పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పర్వతగిరి క్లస్టర్ రెవిన్యూ పరిధిలో మంగళవారం స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్ రైతులకు అందరికి పంట నష్టం పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పీర్యా నాయక్, వార్డు సభ్యులు భూక్య సరోజ, సునీత, వెంకన్న, రవీందర్, ప్రమీల,రైతులు ఇస్లావత్ రామ భద్రు, మోహన్, సుమన్, యాకు, దేశీరాం, రామ చంద్రు, మంగులాల్, మూడు దాని, శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

వరంగల్

బుధవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

అక్టోబర్ 6న హనుమకొండకు కేటీఆర్ రాక



నవతెలంగాణ-సుబేదారి

అక్టోబర్ 6న హనుమకొండకు కేటిఆర్ రానున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. మంత్రి కేటీఆర్ 6న పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని దాస్యం అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు మంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతోఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ కేటీఆర్ పర్యటనలో హనుమ కొండ వరంగల్ పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. హెలిపాడ్, సభా స్తలి పై ప్రత్యేక ద్రుష్టి సారించాలి అని అన్నారు.ఈ సమావేశంలో కుడా చైర్మన్ సుందర్‌రాజు, సీపీ రంగనాథ్, కలెక్టర్ సిక్తాపట్నాయక్, మునిసిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : ఎంపీపీ



నవతెలంగాణ-పర్వతగిరి

మహిళల కోసం ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని ఎంపీపీ లునావత్ కమల అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం మదర్‌థెరిస్సా మండల సమాఖ్య 16వ వార్షిక మహాసభ ఎంపీడీఓ కార్యాలయంలో అధ్యక్షురాలు అబ్బరబోయిన నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కమల హాజరై మాట్లాడుతూ మహిళ సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఒక్కొక్క సంఘానికి రూ.20లక్షల వరకు లింకేజ్ వస్తుందన్నారు. ఇట్టి ఋణాన్ని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మహిళలు సంఘటితంగా ఉంటేనే ఏదైన సాధించవచ్చున్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ రంగు రజిత, ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపీఎం కృష్ణమూర్తి, సీసీలు కాంతయ్య, రమాదేవి, సుధాకర్, వివోఏలు, మహిళా సంఘాల ఓబీలు, మదర్ థెరిస్సా మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సీపీఐ వరంగల్ జిల్లా నాయకులు తాళ్లపల్లి రహేలా, అంబాల సత్యం అన్నారు. 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో మంగళవారం నేస్తం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వంద మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ నాయకులు మాట్లాడుతూ అవసరమైన సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు జె.మహంతి, ఎంజీఎం బ్లడ్ బ్యాంక్ వైద్యులు ఆశ, కళ్యాణి సిబ్బంది స్వప్న శ్రీనివాస్, యూత్ నాయకులు తాళ్లపల్లి రాకేష్, మహేష్, చందు, కళ్యాణ్, సూర్య, సాత్విక్, కృష్ణ, ఆశిష్, అంబేద్కర్, విక్టోరియా, దివ్య పాల్గొన్నారు.

ఎస్సార్ నగర్‌లో అన్నదానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్ నగర్‌లో మంగళవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఈ ఉత్సవాల వలన పిల్లలలో నాయకత్వ లక్షణాలు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, నాయకులు కేతిరి రాజశేఖర్, వసులాది మల్లయ్య, మచ్చర్ల స్టాలిన్, రాపర్తి సతీష్, వెంకన్న, చంద్రం పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-దెస్క్

మనస్తాపంతో పురుగుల మందు తాగి మహిళ మృతి చెందిన సంఘటన నల్లబెల్లి మండలంలో చోటుచేసుకుంది. మృతురాలి కుమారుడు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఆసరవెల్లికి చెందిన బానోతు మంగమ్మ (65) ఇంటి వద్ద ఉంటూ తనకు వచ్చే పెన్షన్‌తో జీవనాన్ని కొనసాగిస్తూ చిన్న కుమారుడైన నాగరాజు వద్ద ఉంటుంది. ఈ క్రమంలో పెద్ద కుమారుడు హుస్సేన్ భార్య కవిత ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో మంగమ్మతో గొడవపడి ధూషించగా మనస్తాపంతో పురుగుల మందుసేవించి అపస్మారకస్థితికి చేరుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ఏరియా ఆసుపత్రికి అక్కడ నుండి ఎంజీఎం వరంగల్ తరలించి చికిత్స చేయిస్తుండగా సోమవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నగేష్ తెలిపారు.

ఉత్తమ లఘుచిత్ర దర్శకుడికి సన్మానం

నవతెలంగాణ-గీసుగొండ

2020-21గాను ప్లాస్టిక్ రద్దుపై లఘుచిత్రం తీసిన ధర్మారం జెడ్పిఎస్ఎస్ ఆంగ్ల ఉపాధ్యాయుడు దుర్గాచారి జాతీయ స్థాయికి ఎంపికై ఈనెల 23న ఉత్తమ దర్శకుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆ లఘు చిత్రంలో నటించి న విద్యార్థులను, చిత్ర దర్శకుడైన దుర్గాచారిని హెచ్ఎం వై.సాంబయ్య, ఎస్ఎంసీ సభ్యులు కొక్కండ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

చెరువు కట్టపై పిచ్చి మొక్కల తొలగింపు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని దేవుని చెరువు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలను, ముళ్ళ పొదలను డోజర్‌తో తొలగించినట్లు సర్పంచ్ కందగట్ల రవి తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం దేవుని చెరువులో శాయంపేట గ్రామంలోని గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ముందస్తుగా కట్టను చదను చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో గణపతి నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల కమిటీ నిర్వాహకులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పాల్గొన్నారు.

డీజే సౌండ్స్‌కు అనుమతి లేదు : ఎస్ఐ

నవతెలంగాణ-శాయంపేట

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించనున్న నిమజ్జన వేడుకల్లో డిజె సౌండ్ సిస్టం కు ఎటువంటి అనుమతి లేదని ఎస్సై దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా డీజే సౌండ్ సిస్టం వినియోగిస్తే వారిపై కేసు నమోదు చేసి, సీజ్ చేస్తామని హెచ్చరించారు. యువకులు మద్యం సేవించి ఉత్సవాలలో పాల్గొనవద్దని, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సాయంత్రం 6 గంటలలోపు పూర్తి చేయాలని, డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'గృహలక్ష్మీ' కింద 8400 ఇళ్లు మంజూరు

35,359 దరఖాస్తులు.... పూర్తికాని విచారణ

మంజూరు పత్రాల పంపిణీ - వెయిటింగ్ లిస్ట్ రూపకల్పన



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మీపథకం కింద ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. హన్మకొండ జిల్లాకు ఈ పథకం కింద 8,400 గృహాలు మంజూరయ్యాయి. ఈ పథకం కింద ఇప్పటి వరకు 35 వేల 359 దరఖాస్తులు వచ్చాయి. వీటిని విచారించిన పిదప లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులకు పథకం మంజూరైనట్లు ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నేతలు లబ్దిదారులు ఇళ్లు కట్టుకోవడానికి ముగ్గు సైతం పోయడం గమనార్హం. ఈ పథకం కింద ఇచ్చే రూ.3లక్షల నిధులను మూడు దఫాలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. బేస్‌మెంట్ స్థాయిలో, స్లాబ్ స్థాయిలో, ఇల్లు పూర్తయ్యాక రూ.1లక్ష చొప్పున ఇవ్వనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ వస్తే ఈ పథకం కింద ఇచ్చే నిధులు నిలిచిపోతాయేమోనన్న ఆందోళన లబ్దిదారుల్లో వ్యక్తమవుతుంది. ఇంటినిర్మాణానికి కేవలం రూ.3 లక్షలే ఇవ్వడం పట్ల కూడా లబ్దిదారుల్లో అసంతృప్తి వుంది. అర్హతలున్నా ఈపథకం వర్తింపచేయలేని వారిని వెయిటింగ్ లిస్ట్‌లో పెట్టనున్నారు. ఈ మేరకు ఒక ప్రత్యేకమైన జాబితాను రూపొందిస్తున్నారు.

గృహలక్ష్మీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నా క్షేత్రస్థాయిలో లబ్దిదారుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద 4 లక్షల ఇండ్ల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. సొంత భూమి వుండి, ఆహార భద్రత కార్డు కలిగిన మహిళలకు ఈ పథకాన్ని మంజూరు చేయనున్నారు. హన్మకొండజిల్లాకు 8,400 గృహాలను మంజూరు చేశారు. ఇందుకుగాను 35 వేల 359 దరఖాస్తులు జిల్లాకేంద్రానికి చేరాయి. వీటిని ఆయా మండల, గ్రామస్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. విచారణ పూర్తిచేసిన దరఖాస్తులకు సంబంధించి అర్హత సాధించిన వారికి ఇప్పటికే గృహలక్ష్మీ పథకం మంజూరైనట్లు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేయడం గమనార్హం. ఒకవైపు దరఖాస్తులపై విచారణ జరుగుతుండగానే పలువురికి మంజూరుపత్రాలను పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు గృహలక్ష్మీ పథకాన్ని వడివడిగా అమలు చేయడానికి సర్కార్ నిర్ణయించుకుంది.

డబ్బులు ఎప్పుడొచ్చేనో..?

గృహలక్ష్మీ పథకం కింద ఎంపికైన లబ్దిదారుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పథకం కింద ఎంపికవడం, మంజూరు పత్రాలు తీసుకొని ఇంటి నిర్మాణం ప్రారంభించడం బాగానే వున్నా, ఈలోపు ఎన్నికల షెడ్యూల్ విడదలయితే బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన మేరకు తొలిదశలో రూ.1లక్షను విడుదల చేస్తారో, లేదోనన్న సందేహాలున్నాయి. సొంతస్థలం కూడా మహిళ పేరిట వుండాలనే నిబంధనపై కూడా ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఇదిలావుంటే సొంతంగా నిర్మించుకునే ఇంటికి రూ.3 లక్షలు ఈ పథకం కింద ఇస్తున్న సర్కార్ మూడుదశల్లో ఇవ్వడం పట్ల కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గృహలక్ష్మీ పథకం కింద ఇచ్చే రూ.3 లక్షల నిధులు మరీ తక్కువ కాగా, ఈ మొత్తాన్ని మూడు దఫాలలో ఇవ్వడమేమిటి ? అని ప్రశ్నిస్తున్నారు.

రెండు గదులు, టాయిలెట్‌లతో సహా ఒకమోస్తరుగా నిర్మించాలంటే కనీసం రూ.10 నుండి రూ.15 లక్షలు ఖర్చవుతున్నాయి. బిల్డింగ్ మెటీరియల్ ధరలు తీవ్రంగా పెరిగాయి. ఈ క్రమంలో గృహలక్ష్మీ కింద కేవలం రూ.3 లక్షలే ఇవ్వడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతుంది.

మళ్లీ వెయిటింగ్ లిస్ట్..

గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించాక అర్హత వున్నా ప్రస్తుతం ఇవ్వలేని పక్షంలో భవిష్యత్తులో వారిని ఎంపిక చేయడానికి వెయిటింగ్ లిస్ట్‌ను కూడా ఇదే క్రమంలో రూపొందిస్తున్నారు. గ్రామస్థాయిలో ఈ జాబితాలను రూపొందించడం గమనార్హం. ఒక్కో నియోజకవర్గానికి 3వేల గృహాలను మంజూరు చేయగా, ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే హన్మకొండ జిల్లాలో పరకాల నియోజకవర్గంలో మొత్తం 9,944 దరఖాస్తులు వచ్చాయి. పరకాల మున్సిపాలిటీలో 1,651, పరకాల మండలంలో 1,575, ఆత్మకూరులో 2,343, దామెరలో 1,847, నడికుడలో 2,528 దరఖాస్తులు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో మరో రెండు మండలాలు గీసుగొండ, సంగెం మండలాలు వరంగల్ జిల్లా పరిధిలో వున్నాయి. ఈ రెండు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను కూడా కలిపితే ఈ సంఖ్య మరింత గణనీయంగా పెరిగే అవకాశముంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 4,067 దరఖాస్తులు వచ్చాయి. హుజురాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన మండలాల్లో కేవలం కమలాపూర్ మండలం మాత్రమే హన్మకొండ జిల్లాలో వుంటుంది. కేవలం కమలాపూర్ మండలంలోనే 4,536 దరఖాస్తులు వచ్చాయి.

మండలం	దరఖాస్తులు
ఆత్మకూరు	2,343
భీమదేవరపల్లి	2,384
దామెర	1,847
ధర్మసాగర్	2.733
ఎల్కతుర్తి	2,158
గ్రేటర్ వరంగల్	4,044
హన్మకొండ	21
హసన్‌పర్తి	2,478
ఐనవోలు	2,573
కమలాపూర్	4,536
కాజీపేట	2
నడికూడ	2,528
పరకాల	1,575
పరకాల మున్సిపాలిటీ	1,651
శాయంపేట	3,160
వేలేర్	1,326
వరంగల్ అర్బన్	0
మొత్తం	35,359

అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలు పెంచాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడి కార్యకర్తలు జీతభత్యాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర పిలుపు మేరకు హనుమకొండ ప్రాజెక్టులోని ధర్మసాగర్ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు ఆధ్వర్యంలో మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందారని వారికి కనీస వేతనాలను రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన అంగన్వాడి కార్యకర్తలకు టీచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షల పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌లో బడ్జెట్‌ను పెంచి, ఉద్యోగ భద్రతను కల్పించాలని ఆరోపించారు. అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన కోరికలను ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉదతం చేస్తూ, పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అంగన్వాడి కార్యకర్తల అధ్యక్షులు బొడ్డు వసంత, బేబీ రాణి, లత, రాజమ్మతదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి రక్షించాలని సీపీఎం రాస్తారోకో



నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమణ చేసుకొని రైతుబంధు తదితర పథకాలను లబ్ధి పొందుతున్న అక్రమణదారులనుండి ప్రభుత్వ భూమిని రక్షించాలనే కలెక్టర్ ఆదేశాలను తక్షణమే అమలు పరచాలని సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం నెక్కొండ అంబేద్కర్ కూడలిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెవాసులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎంపార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన కలెక్టర్ ఆదేశాలను అమలు పరచకపోవడంతో విసికెత్తి సిపిఎం నాయకులు రాస్తారోకోకు దిగామన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ భూముల సర్వేనెంబర్లు 436, 32 లో ప్రభుత్వ భూమిని రక్షించడంలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైందని వెంకన్న మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కాపాడాలని రెవెన్యూ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టిన సిపిఎం నేతలపై కేసులు పెట్టిన శ్రద్ధ ప్రభుత్వ భూమిని రక్షించడంలో లేకపోవడం దురదృష్టకరమన్నారు.

నెక్కొండలో జరుగుతున్న ఈ దారుణ పరిస్థితులను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పలుకుబడితో నేతలు మోకాలాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రెవెన్యూ అధికారులు యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వ భూమిని రక్షించి అక్రమంగా రైతుబంధు పొందుతున్న బొబ్బల యాదవరెడ్డిపై చర్యలు చేపట్టి 436,32లోగల భూములను ఆక్రమించి యధేచ్చగా సాగు చేస్తున్న అతనిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు పలసం ముత్తయ్య, రామస్వామి, అశోక్, అనిత, కవిత, రాధా, యాదమ్మ, శాంతమ్మ, యాకయ్య, సామ్య, సర్దార్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్ పర్యటను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ జిల్లాలోనే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మెడికల్ హబ్ గా మారబోతుందని ఎంపీపీ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, జెడ్పిటిసి సరోజహరికిషన్ అన్నారు. నెక్కొండలో మంగళవారం సొసైటీ చైర్మన్లు సంపత్ రావు, దామోదర్ రెడ్డి ముఖ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నర్సంపేటలో ఈనెల 28న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేతులమీదుగా మెడికల్ కాలేజ్ నిర్మాణం కోసం జరిగే శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రజలతోపాటు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మెడికల్ కాలేజీని మంజూరుతోపాటు మెడికల్ ల్యాబ్ ను నర్సంపేటకు మార్చారన్నారు. మంత్రి హరీశ్ పర్యటనకు నెక్కొండ మండలం నుంచి 6వేల మంది తరలి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా వైద్యకశాశాల ప్రారంభోత్సవానికి అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలన్నారు. మెడికల్ కాలేజ్ శంఖుస్థాపనతోపాటు దళితబంధు, గహలక్ష్మీ తదితర పథకాల లబ్దిదారులకు పొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేశ్ యాదవ్, రెడ్లవాడ, సూరిపల్లి సొసైటీ ఛైర్మన్లు జలగం సంపత్ రావు, ఘంటా దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, రైతుబంధు నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, మాజీమార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంటుక సోమయ్య, మండల నాయకులు గాదె భద్రయ్య, దొనికెన సారంగపాణి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొనికేటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్స్ ధర్నాకు నాయిని సంఘీభావం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆశా వర్కర్స్ కు ఫిక్స్ డ్ వేతనాలు, ప్రమాద బీమా, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలంటూ హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్స్‌కు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఆశా వర్కర్స్ కు ఫిక్స్‌డ్ వేతనాలు రూ.18వేలు నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్స్ పరిష్కారించాలని కోరుతూ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 106 రోజులు సమ్మె, ధర్నాలు చేసిన, కలెక్టర్ ఆఫీస్ల ముందు ముట్టడి చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదు రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్స్ పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందినవారన్నారు. వీరు ఎప్పటికప్పుడు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వం ఆదేశించిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్ల పాత్ర పోషించారు. కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను గాలికొదిలేశారని విమర్శంచారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు వెంటనే ఫిక్స్‌డ్ వేతనాలు రూ.18వేలు నిర్ణయించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలంటూ హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నాకు సంఘీభావం తెలిపిన నాయిని మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనా లు వెంటనే అమలు చేయాలంటూ తెలంగాణా రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అను బంధ సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ ఎదుట ధర్నా చేస్తు న్న హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయి ని రాజేందర్ రెడ్డి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్‌రాజు, నాయిని ఉదయ రెడ్డి, ఆశా వర్కర్స్ సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ధర్మల రామమూర్తి, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజనపథకం వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు : సీపీ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వినాయక నిమజ్జనం పురస్కరించుకొని నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతొంది. కావున వరంగ ల్ వరంగల్, హన్మకొండ, కాజీపేట పరిధిలో నగరంలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలతోపాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాని ట్రైసిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ మంగళవారం వెల్లడించారు.

ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా బుధవారం నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి మరుసటి రోజు తేది గురువారం ఉదయం 10 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు, ఆంక్షలు కొనసాగుతాయని సీపీ తెలిపారు.

భారీ వాహనాలకు ట్రాఫిక్ మళ్ళింపు ఆంక్షలు

- ములుగు,భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్‌రింగ్‌రోడ్డు నుండి వెళ్ళవలెను.భూ పాలపల్లి, పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్‌రింగ్‌రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడుపెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను.
- భూపాలపల్లి, పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్‌పీరిలు, గొర్రెకుంట వెళ్ళవలెను.
- సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.

వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయి.

- ములుగు, పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సిపిఓ అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.
- హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.
- హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.
- వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్, నాయుడు పెట్రోల్ పంప్‌సెంటర్, ఉర్సుగుట్ట,అదాలత్, బాలసముద్రంరోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు

- సిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళేరోడ్డు ద్వారా వెళ్ళవలెను.6అడుగుల కన్న ఎక్కువ ఎత్తుకలిగిన విగ్రహా లతో కూడిన వాహనాలు, వినాయక విగ్రహాల తో కూడిన లారీలు సిద్దేశ్వర గుండంలో నిమజ్జనం కు అనుమతించబడవు,ఇట్టి వినాయక విగ్రహ వాహనాలు నిమజ్జనం గురించి కోట చెరువు మరియు చిన్న వడ్డేపల్లి చెరువులకు వెళ్ళవలెను.
- శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.
- కోటచెరువు వైపు నిమజ్జనం కొరకు వెళ్ళే వాహనాలు పెద్దమ్మగడ్డ, ములుగు జంక్షన్, యం.జి.యం, ఆటోనగర్ మీదుగా కోటచెరువుకు వెళ్ళవలెను.
- ఎక్సైజ్‌కాలనీ, రెవెన్యూ కాలనీ మరియు వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.
- చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఏనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.
- కోట చెరువులో వినాయక విగ్రహ నిమజ్జన అనంతరం వాహనాలు హనుమాన్ జంక్షన్, పెద్దమ్మగడ్డ నుండి కేయూసి జంక్షన్ మీదగా తిరిగి వెళ్లాల్సి వుంటుందని సీపీ తెలిపారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత : ఈస్ట్ జోన్ డీసీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

గణేష్ నిమజ్జన శోభాయాత్ర మండలంలో ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రజలు,భక్తులు సహకరించాలని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ కోరారు. మంగళవారం మండలంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కటాక్షపూర్ పెద్ద చెరువును,నిమజ్జనం జరిగే ప్రదేశాలను ఈస్ట్ జోన్ డిసిపి స్థానిక సిఐ రవిరాజు,తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లతో పాటు,గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసేందుకుగాను క్రేన్ల వినియోగం,రోడ్డు మరమ్మత్తులు పరిశీలించి డిసిపి సంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జన సమయంలో విధుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి, అనంతరం వాహనం తిరిగి వెళ్ళే మార్గాలకు సంబంధించిన విషయాలపై డిసిపి పలు సూచనలు చేసారు.

55వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆరూరి పూజలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భీమారంగ్రామంలోని శ్రీ లంభోదర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రిలో ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం కుంకుమ పూజ కార్యక్రమానికి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. గణపతిని దర్శించుకు న్న సందర్భంగా యూత్ సభ్యులు వారిని శా లువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, 55వ డివిజన్ యూత్ అధ్యక్షులు గుంజే సాయి కుమార్,గ్రామ మహిళా అధ్యక్షురాలు సంగాల సరోజన, దోనికెల సరేష్, లంభోదర యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్త పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

రానున్న సార్వత్రిక ఎన్నికలలో అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టోరల్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు విధులు, బాధ్యతలు అత్యంత ప్రధానమైనవని, నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అన్నిపోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించి సత్వర చర్యలకు నివేదికలు అందించాలన్నారు. ఎన్నికలకు ముందు చేయాల్సిన ఆయా పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా కమ్యూనికేషన్ ప్లాన్‌సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్ళడానికి రూట్ మ్యాప్ చేయాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వోనరెబుల్ ఏరియాలను గుర్తించాలని, వనరబిలిటి మ్యాప్ చేయాలన్నారు. జెండర్ రేషియో క్రాస్‌చెక్ చేసుకోవాలన్నారు.సెక్టోరల్ అధికారి అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీఎం మొబైల్ డేమోన్‌స్ట్రేషన్ జరుగుతుందని, ఓటర్లకు ఓటు వేసే ప్రక్రియపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా తమవిధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి వివాదాలకు తావివ్వరాదన్నారు. అందరూ టీం వర్క్‌గా పని చేయాలి అని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, ఆర్‌డివో రమేష్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గృహలక్ష్మీ మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.వారు మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా లబ్ధిదారులకు ప్రభుత్వం 3 లక్షల రూపాయలు అందించి సొంతింటి కల నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావురే కమల-రాజేశ్వరరావు,జిల్లా నాయకులు కక్కెర్ల రాజు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,కార్యదర్శి రవికుమార్,ఉపసర్పంచ్ కక్కెర్ల వనమాల-సుధాకర్, నాయకులు వేముల నవీన్,లకిడే రాజమల్లాజీ,వేల్పుల గణేష్ పాల్గొన్నారు.

హెచ్ఎంకు అంగన్‌వాడీల సన్మానం

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులోని జెడ్‌పిహెచ్ఎస్ వేలేరు హెచ్ఎం గౌరీశెట్టి రాజన్నను మంగళవారం అంగన్వాడి సిబ్బంది శాలువాతో సన్మానించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీల్లో భాగంగా జెడ్‌పిహెచ్ఎస్ వేలేరు పాఠశాలకు అదే పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించి అదే గ్రామానికి చెందిన గౌరిశెట్టి రాజన్న బదిలీపై రాగా అంగన్వాడీ సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, కవిత, సుమలత, రాధ, సాంబలక్ష్మి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-శాయంపేట

రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జీఎస్ఆర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో ధన బలానికి, ప్రజా సేవకు మధ్య పోటీ జరగనుందని, గత 40 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు లేకున్నా అనునిత్యం పేదల పక్షాన పోరాడుతూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావుకు ప్రజలు మద్దతు పలికేలా ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లి నియో జకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపేలక్ష్యంగాపనిచేయాలన్నారు. అనంతరం మండల యూ త్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలయూత్ అధ్యక్షునిగా సాదు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోగీల సుకుమార్, మిట్టపల్లి సతీష్, ఉపాధ్యక్షులుగా మునుకుంట్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ముసుకుల నరేష్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా వల్లెపు దిలీప్, కార్యదర్శిగా మాందాటి తిరుమలేష్, కోశాధికారిగా లడే నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా మల్సాని తిరుపతిరావు, ఎడ్డే సుమన్, అనంతుల విజయ్, వంటేరు శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్, నిమ్మల రమేష్, రాజ్కుమార్, రాజు, కట్టయ్య శివ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-శాయంపేట

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్బిఐ రోడ్డు, తెలుగు వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాసాని విద్యాసాగర్, కోట సమ్మయ్య, బంక రమేష్, పైడిమల్ల సుధాకర్, రాజిరెడ్డి, హరికృష్ణ, వినీత్, నాగమణి, రాజేష్ కన్నా, విగ్నేష్, వేణు, శ్రీకాంత్, కిషోర్, రాకేష్, అభిషేక్ రెడ్డి, అభిరామ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే చాకలి ఐలమ్మకు గుర్తింపు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్







నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే చాకలి ఐలమ్మకు ప్రభుత్వం తగిన గుర్తింపు గౌరవం ఇస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హన్మకొండ న్యూ శాయంపేటలోని ఐలమ్మ విగ్రహా నికి దాస్యం పూలమాలవేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమం సమయంలో తెలంగాణ వస్తే ఏమొస్తది అని చెప్పిన వారికి, తెలంగాణ వస్తే అన్ని వర్గాల వారికి ఆత్మగౌరవంతోపాటు, భవనాలను, ఆర్థికంగా బలపడడానికి కూడా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో లాండ్రీషాపులు కలిగి వున్న వారికి ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుం దన్నారు. ఆత్మగౌరవంతోనే కుల సోదరులందరూ కూడా ఆర్థికంగా బలపడుతున్నారన్నారు. హైదరాబాద్ రాష్ట్ర రాజధానిలో ఆత్మగౌరవభవనాలను నిర్మిస్తున్నామన్నారు. బీసీబంధు ద్వారా కూడా అనేకమంది రజక సోదరులకు రూ.1లక్ష అందించామన్నారు. ఒకవైపు ఆత్మగౌరవంతోపాటు మరొక వైపు ఆర్థికంగా బలపడడానికి అన్నికులాల వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇతర పార్టీలు చాకలి ఐలమ్మ పేరును రాజకీయం కోసం వాడుకున్నారని, తమ బీఆర్ఎస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ సేవలను గుర్తించి తన జయంతిని అధికారకంగా జరుపుతుందన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, కూడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తాపట్నాయక్, స్థానిక కార్పొరేటర్లు, మామిండ్ల రాజు, రజక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ...

వీరనారి సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు .మంగళవారం హంటర్ రోడ్డు లోని ఎం.ఆర్ భవన్ లో ఐలమ్మ జయంతి సందర్భంగాఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్లపై పోరాడి తనసర్వస్వాన్ని త్యాగం చేసిన ఐలమ్మను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో చాకలి ఐలమ్మ పండించిన ధాన్యం అక్కడి దొర గూండాలు బలవంతంగా లాక్కోవాలని చూసినప్పుడు ఈ పోరాటం సాయుధ రూపం తీ సుకుందని, అయ్యా బాంచన్ నీకాల్మొక్తా అని దొరల కింద బానిసలుగా బ్రతుకుతున్న తెలంగాణా రైతుల్లో పోరాటం చేయాలనే స్ఫూర్తినిరగిలించారని కొనియాడారు. నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాటానికి పిలుపునివ్వడంతో ఐలమ్మ నిజమ్ నవాబు దేశముఖ్ దొరలకు వ్యతిరేకంగా పోరాడి తరిమికొట్టిన గొప్ప చరిత్ర ఆమెకే దక్కిందని కొనియాడారు. వారిస్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు నడుస్తున్న గుడిసెల పోరాటాల్లో మనందరం ముందుండాలని, వాటిని సాధించుకోవడం కోసం ఐలమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకొని విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అలకుంటా యకయ్య, సభ్యులు దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, పల్లకొండ శ్రీకాంత్, శివరాత్రి కర్నకర్, చందర్, ఓర్సు నవ్య, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రజకసంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, మామిడి అశోక్, రాజేందర్, పాపయ్య, కరణ్ బాబు, గణేష్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె వెంట నాయకులు రాయరాకుల మొగిలి, గడ్డం రమేష్, నరహరిశెట్టి రామకృష్ణ, వనం నిర్మల దేవరాజ్, నాగరాజు, సత్యనారాయణ, వీరస్వామి, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

భూ కబ్జాల్లో 'వరంగల్ పశ్చిమ'కు ప్రథమస్థానం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, అనుచరుల మితిమీరిన ఆగడాలతో భూ కబ్జాల్లో తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం భూకబ్జాలల్లో మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అతని అనుచరుల భూకబ్జాలు మితిమీరుతున్నాయి. ఎక్కడ ఖాళీస్థలం కనబడితే అక్కడ కబ్జాలు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు బీఆర్ఎస్ నాయకులు చట్టవ్యతిరేకంగా కబ్జాలకు పాల్పడి ఇప్పుడు మాత్రం లీగల్‌గానే భూకబ్జాలు పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ స్థలాలను మొత్తం బినామీ పేర్లతో వినయ్ భాస్కర్ కబ్జా చేశారని ఎఫ్‌టీఎల్ భూములు చెరువులు, కుంటలను బీఆర్ఎస్ నాయకులు కబ్జాలు చేసి నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతుంటే అధికారా యంత్రాంగం చోద్యం చూస్తుందని విమర్శించారు. గతంలో ఎన్నారైలు తమ స్థలాలను స్మశాన వాటికలకు, పాఠశాలలకు దానం చేసిన సందర్భాలు మనం చూశామని మాండవ శేషగిరి రావు అనే వ్యక్తి తమ తాతలు 1000గజాలు స్మశాన వాటికకు ఇచ్చారని దానికి కంపోన్‌షెట్‌గా 1000 గజాలు జూ పార్క్ ఎదుట అతనికి కేటాయించడానికి కార్పోరేషన్లో అప్రూవల్ చేయడానికి వినయ్ కౌన్సిల్‌లో పెట్టడం జరిగింది. కానీ అప్పటి కౌన్సిల్‌లో కడియం శ్రీహరి ఒప్పుకోలేదని రెండోసారి కౌన్సిల్‌లో అప్రూవల్ తీసుకొని అతని అనుచరులకు అప్పచెప్పడం జరిగింది. స్థలాలు కబ్జాకు గురవుతుంటే కార్పోరేషన్ ఏం చేసింది ? లేదా అప్పట్లో ఉన్న కార్పోరేషన్ అధికారికి ఏమైనా వాటా ఉందో ? అని సందేహం వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ నగరం 54వ డివిజన్ పోచమ్మ కుంటలో ప్రభుత్వ భూమి ఆక్రమణగురై వెలిసిన అపార్ట్‌మెంట్లు, భవనాలు, కాజీపేట బందం చెరువు దాదాపు అన్యాక్రాంతమవుతుంది. కలెక్టర్, ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి ఏవిధంగా ఆక్రమణ చేసారో ? ఎంత మేరకు ఆక్రమణకు గురయ్యాయో ? గుర్తించి కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలాలు కాపాడాలని కోరారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ఏం చేసినా చెల్లుతుందని విర్రవీగుతున్న బీఆర్ఎస్ నాయకులు ఆఖరికి నాలాలు, కుంటలు, చెరువులను కూడా వదిలిపెట్టకుండా ఆక్రమించుకుంటున్నారని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాట లతో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాజీపేటకు బస్టాండ్, జూనియర్ కాలేజీ కావాలని కొట్లాడావు కదా మరి ఇప్పుడు మీ ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది మరి ఎందుకు నువ్వు తీసుకురాలేక పోతున్నావని ప్రశ్నించా రు. 500 డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల గురించి, కాజీపేట బస్టాండ్ గురించి చెప్పమంటే చెప్పలేదు, ఇక దీనికి వినయ్ భాస్కర్ ఏం జవాబు చెపుతాడు, అతని దగ్గర దేనికి జవాబు లేదు. చివరకు జర్నలిస్ట్ లకు ఇస్తానన్న స్థలాలు ఇవ్వకుండా ఇవ్వకుండా దోచుకుతిన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ హోదాలో ప్రజలకు మీరేం చేశారో చెప్పాలని నిలదీస్తే దానికి జవాబు ఇవ్వకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని మాపై దాడులు చేయిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సామాన్యునికి న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదని రాబోయే రోజుల్లో మీకు ప్రజల చేతుల్లో శిక్ష తప్పదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి అధ్యక్షుడు బొమ్మతి విక్రం, జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వప్న, రహీమున్నిసా బేగం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, పులి రాజు, తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, బొంత సారంగం, కే.సమ్మయ్య, రంగు సుధీర్, డివిజన్ అధ్యక్షులు ఎ.శివాజీ, కే.నాగరాజు, మహమ్మద్ జాఫర్, బి.శ్రీధర్ యాదవ్, షేక్ అజ్గర్, పి.సంతోష్, ఓరుగంటి పూర్ణ, కే. ప్రదీప్, జి. సంగీత, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III-ADDL. JUNIOR CIVIL JUDGE, WARANGAL, AT : HANUMAKONDA
O.S.NO. 446 OF 2023

Between:
1. Pakala Sitha
2. Pakala Krishna Rao
3. Pakala Ravindar ...Plaintiffs

And
1. The Tahasildar, Warangal Mandal
2. To whomsoever it may concern ...Defendants

NOTICE

To
TO WHOMSOEVER IT MAY CONCERN

WHEREAS, the above said plaintiff had filed the above suit for declaration of legal heirs of Late Pakala Pothana and the above said suit is coming for calling for objections if any from the General Public.

Therefore, the persons, Institutions, Companies or to whomsoever it may concern hereby called upon to bring any objection for declaring the plaintiffs as legal heirs of Late Pakala Pothana by the Hon'ble Court by appearing before the above mentioned court either personally or through pleader on **03-10-2023 at 10.30 A.M.** failing which it is deemed that there are no objections for the Hon'ble court for declaring the plaintiffs as the legal heirs Late Pakala Pothana and accordingly an order will be passed by the Hon'ble Court. Any objections filed later on shall not be considered by the Hon'ble Court.

// BY THE ORDERS OF THE HON'BLE COURT//
K. JOSEPH BALAPRATHAP
J.JAGAN
Advocates
Cell:9392603678, 9490791843
Dt:22-09-2023.

ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-శాయంపేట

గ్రామీణ ప్రాంత మహిళలకు ప్రభుత్వ పథకాలు, ప్రోగ్రామ్స్ పై అవగాహన కల్పించాలని మహిళా సాధికారత కేంద్ర జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ కళ్యాణి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయితీ కార్యదర్శులకు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు, సంక్షేమ శాఖలో మహిళా సాధికారత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం హనుమకొండ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ మహిళలను వివిధ కార్యక్రమాల్లో చేరేలా ప్రోత్సహించి వారి అభివృద్ధి చెందేలా సహాయం అందజేస్తుందని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్స్, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ లైన్ నెంబర్ 1098, ఎల్డర్ లైన్ నెంబర్ 14567 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఏపీఓ కీర్తిఅనిత, డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 538 OF 2023

Between:
1. Balamoori Prathima @ Thakkallapally
2. Thakkallapally Nandi Priya
3. Thakkalapally Varalaxmi ...Plaintiffs

AND
Whom so ever it may concern
The State of Telangana,
District Collector, Hanamkonda ...Defendants

NOTICE

To
WHOSOEVER IT MAY CONCERN

It is to inform that in I.A.NO.259/2023 in O.S.NO. 538 of 2023 on the file of IVth Addl. Junior Civil Judge at Hanamkonda has passed on 22-09-2023 on the application of the plaintiffs for publication for raising any objection or claims in view of the plantiffs filing the suit to declared plaintiffs as legal heirs and successaors to Late Sri Thakkalla pally Bheem Rao, S/o. Ram chander Rao, H.No. 1-8-399, Balasamudram, Hanamkonda.

Therefore, to whom-so-ever concern to rainse any claims or objection to the same shall appear before the IVth Addl. Junior civil judge at Hanamkonda by on or before 20-10-2023.

// BY THE ORDERS OF THE HON'BLE COURT//
V. BALA KISHAN RAO
Advocate for Plaintiff

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT HANUMAKONDA
O.S. NO. 70 OF 2021

Between :
Gowrishetty Veeraiah and 3 others ...Plaintiffs
And
Jangili Prabhakar and 2 others ...Defendants

To
DEFENDANT NO.1) Jangili Prabhakar, S/o. J.Papaiah, Age: 52 years, Occu: Business, R/o.H.No.4-6-145, Kumar pally, Hanamkonda, Warangal District.
Defendant No. 2) Rani Elizabeth, W/o. Chandramouli, Age: about 75 years, Occu: Household, R/o. H.No.3-15-55, Peddammagadda, Hanamkonda, Warangal District. {Impersonated person}

Please take notice that the plaintiffs have filed the above suit for declaration and permanent injunction against you & another. The above case is posted 30.10.2023 for your appearance. Therefore you are hereby directed to appear before the Hon'ble court on 30-10-2023 at 10:30 am failing which the matter will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT//
CH. SWAMYNATHAN
ADVOCATE
H.N0.1.2-1-70, S.V.N.ROAD, WARANGAL

ప్రైవేట్ గురుకుల కళాశాలలో కలకలం

చున్నీతో ఉరివేసుకొని విద్యార్థినీ ఆత్మహత్యాయత్నం

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

తోటి విద్యార్థుల ఆందోళన

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని ఓ ప్రైవేటు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం కలకలం చేపింది. రెసిడెన్షియల్ కళాశాలలో వందల మంది విద్యార్థినీలు ఉండగానే ఆ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి గల కారణాలు ఇప్పటి వరకు తెలియరాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యులు తన కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంపై కన్నీరుమున్నీరుగా విలపించడం స్థానికులను కలచివేసింది. చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కళ్లముందే కనిపించడంతో తోటి విద్యార్థినీలో భయాందోళనకు గురవుతున్నారు. ఇంత జరిగినా ఇటు కళాశాల యాజమాన్యం, అటు విద్యార్థినీ తల్లిదండ్రులు పోలీసులకు కనీస సమాచారం అందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే....పర్వతగిరి మండలం బూరుగుమడ్లకు చెందిన మూల యాకూబ్‌రెడ్డి కూతురు (16) ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతోంది. కళాశాల పరిసరాలు నచ్చకపోవడమో లేక అక్కడి వసతి గృహంలో సౌకర్యాల కొరతనో, సరియైన పోషకాహారం కొరతనో లేక ఇంటి సమస్యలో తెలియదు. విద్యార్థినీ మూలశృతి అనే విద్యార్థిని మనస్థాపం చెంది రెసిడెన్షియల్ గురుకుల కళాశాలలోనే వందలాది మంది విద్యార్థినీలు ఉండేగానే చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితికి చేరిన విద్యార్థినీని చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించగా అక్కడపరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కళాశాల యాజమాన్యం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి మెరుగ్గానే ఉన్నప్పటికి 48 గంటలు దాటితే తప్పా చెప్పలేమని అక్కడి వైద్యులు చెబుతున్నారు.

ప్రస్తుతం ఆమె ఆత్మహత్యాయత్నానికి గలకారణాలు బాధిత విద్యార్థిని నోరు విప్పితే కాని తెలియరాదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంపై కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుగు అబ్బయ్యను వివరణ కోరగా విద్యార్థినీ ఆత్మహత్యాయత్నంపై ఫిర్యాదు అందలేదని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే తప్పకుండా విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం జరిగేలా చూస్తామని ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో ఇటీవల శిథిలావస్థకు చెందిన గోడ కూలి ముగ్గురు కూలీలు మత్యువాత పడ్డారని, ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత కుటుంబాలను ఆయన సందర్శించి పరామర్శించారు. గోడ కూలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండ్ర దంపతులు మండల కేంద్రానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకపోవడంతో, నిరుపేదలు శిథిలావస్థకు చెందిన ఇండ్లలో నివసిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరీ చేస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కాదని స్పష్టం చేశారు. మండల కేంద్రానికి 108 అంబులెన్స్ లేకపోవడం వల్ల నిరుపేదల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్నారు. అంబులెన్స్ కోసం పలుమార్లు విన్నవించిన ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా గండ్ర దంపతులు స్పందించి మండలంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మడికొండ ప్రశాంత్, మండల అధ్యక్షులు ఇస్మాయిల్, నజీర్, లక్ష్మణ్, రామ్ చరణ్, రాజకుమార్, తిలక్, శశాంక్ పాల్గొన్నారు.



గణపతి నిమజ్జనోత్సవానికి డీజే నిషేధం: ఎస్సై సతీష్



నవతెలంగాణ-బచ్చన్నపేట

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజల నిర్వహించి రేపు నిమజ్జనంకు వెళుతున్న క్రమంలో ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిమజ్జోత్సవం నిర్వహించుకోవాలని ఎస్ఐ సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజే సౌండ్ సిస్టం వినియోగించినటు వంటి వారిపై కేసు నమోదు చేసి డీజే సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం జరుగుతుందని, మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిమజ్జనం ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే డయల్ -100, లేదా లోకల్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందజేయాలని అన్నారు.

గణేష్ మండపాల వద్ద కుంకుమార్చనలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలం కేంద్రంతో పాటు గ్రామాలలో వాడవాడల్లో నెలకొల్పిన గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని 1వ పోచమ్మ టెంపుల్ వద్ద నెలకొల్పిన గణేష్ మండపం వద్ద, అలాగే బస్టాండ్ పరిధిలోని ఎస్బిఐ మినీ బ్యాంకు వద్ద నెలకొల్పిన గణేష్ మండపం వద్ద 54 ప్రసాదాలతో గణేశునికి సమర్పించారు. ఈ కార్యక్రమాలలో సభ్యులు సందెల కవిత, దొంతుల అనిత, గొల్లపల్లి శ్రీవాణి, శిలపురం హేమ, తోడుపునూరి విజయలక్ష్మి, దిడ్డగ జ్యోతి, పులిగిల్ల రామలింగం, పాండురంగం, బోడకుంట శీను, కొత్తపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశమిస్తే సిద్ధిపేట సరసన నిలబెడతా

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రానున్న ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని, ఒక్క అవకాశమిచ్చి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపిస్తే, అభివృద్ధిలో సిద్ధిపేట సరసన నిలబెడతానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీనియోజకవర్గ ఎమ్మెల్యేఅభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ గ్రామంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్, స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి, చిన్న పెండ్యాల గ్రామం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి అధ్యక్షతన అన్ని వర్గాల ప్రజలతో జెడ్పీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుతో కలిసి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ తాను ఏనాడూ కానీ మాట ఎవ్వరికీ ఇవ్వలేదని, ఒక్కరి దగ్గర కూడా పదవి, పని పేరిట రూపాయి కూడా ఆశించలేదని, ఒకవేళ మీరు తీసుకున్నారని అంటే ముక్కు నేలకు రాసి, క్షమాపణ చెప్పడానికి వెనుకాడనన్నారు. 50యేండ్ల క్రితం ఉన్న నీటి వనరుల



పరిస్థితి పల్లెలు పచ్చగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉంటారనే ఆలోచనతో సీఎం కేసీఆర్ పెద్దపీట వేసి, వ్యవసాయానికి రైతుకు మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని దేశమంతా ఎక్కడా లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని, కాంగ్రెస్ పార్టీ వాళ్ల గుర్తించి కూడా నటిస్తూ రాజకీయం చేయడానికే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఏరకమైన పంటలు పండేది కాదని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసుకుని, వేసవి కాలంలో కూడా నీళ్ళు ఉంటున్నాయని తెలిపారు. బీఆర్ఎస్‌తో పోటీ పడే పార్టీయే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి గారెంటీ లేదని, ఆరు గారెంటీ కార్డు ప్రకటించారని, ఆరు మాసాల క్రితం కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిందని, ప్రస్తుతం ఇస్తున్న ఎన్నికల డిక్లరేషన్ కర్నాటకలో అమలు చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. ప్రజల మధ్య పెట్టే, అవినీతికి మారుపేరు, మోసం చేసే స్కాంలలో కూరిన , దివాళాకోరు కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని ప్రజలే ప్రశ్నించాలని, ఓడిపోయే కాంగ్రెసును, డిపాజిట్ రాని బీజేపికో ఓటేస్తే మురికి గుంటలో వేసిన ట్లేనని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలంటే కేసీఆర్‌ను గెలిపించాలని అభివృద్ధికి దగ్గరగా ఉంటానని తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. చిన్నపెండ్యాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెండ్యాల ఉపేందర్ రావు కడియం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇల్లందుల సుదర్శన్, రైతు సమితి నాయకులు జనగాం యాదగిరి, ఎంపిటిసి ఉమాసమ్మయ్య, ఉప సర్పంచ్ పిట్టల మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల స్వామి, పొన్నం శ్రీనివాస్, హరిబాబు, రాజ్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



కృత్రిమ చేయి కోసం శ్రీకాంత్ గౌడ్ సహాయం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన గోడిశాల వెంకటేష్ రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురై చెయ్యి కోల్పోయారు. చికిత్సకు అయ్యే ఖర్చు వారి దగ్గర లేకపోవడం వలన ఈ విషయాన్ని మండల పార్టీ ముఖ్య నాయకులు, బాధితుడు గోడిశాల వెంకటేష్‌తో సహా బబ్బూరి శ్రీకాంత్‌ని సంప్రదించగానే వారు స్పందించి మియో ఎలక్ట్రిక్ హ్యాండ్ విత్ మెకానికల్ ఎల్బోకు అయ్యే మొత్తం ఖర్చును తాను భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులు, నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, గోడిశాల మల్లేష్, తీగల సత్తయ్య, కారుపోతుల బిక్షపతి, కారుపోతుల సారంగపాణి, ఉడుగు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు : ఎస్ఐ

నవతెలంగాణ-జఫర్‌గడ్

గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నేడు జరిగే నిమజ్జన ఊరేగింపులకు డీజే అనుమతి లేదని ఎస్సై మహేందర్ తెలియజేశారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ గణపతి నిమజ్జనోత్సవానికి డీజే సౌండ్ సిస్టం వినియోగించడం నిషేధించబడిందన్నారు. డీజే సౌండ్ సిస్టం వినియోగించినటువంటి వారిపై కేసు నమోదు చేసి సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం జరుగుతుంది.మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే డయల్100, లేదా లోకల్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం తెలియజేయాలని తెలిపారు.



బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.సెప్టెంబర్ మాసంలో సర్వేజన ఫౌండేషన్-శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వృక్షో రక్షతి రక్షిత పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను ప్రిన్సిపాల్ శ్రీమతి కె.కృష్ణవేణి, ఉపాధ్యాయుల సమక్షంలో మంగళవారం అందజేశారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం కోసం, భవిష్యత్ తరాలు ఉత్తమ విలువలతో జీవించుట కొరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్న సర్వేజనా ఫౌండేషన్ అధ్యక్షులు కింతలి సన్యాసిరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాజన్నకే బీఆర్ఎస్ టిక్కెట్టు ఇవ్వాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా. రాజయ్యకే బీఆర్ఎస్ టిక్కెట్టు ఇవ్వాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. మంగళ వారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన దళిత శ్రేణులతో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ టిక్కెట్టు రాజన్నకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ వెంట నడవాలని, అధికార పార్టీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తెలంగాణ కాంక్ష ధ్యేయంగా పదవీ త్యాగం చేసిన రాజన్నకు అన్యాయం జరిగిందన్నారు. నిత్యం నియోజక వర్గమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళుగా భావిస్తూ, పవిత్రమైన వైద్య వృత్తి సాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల పక్షాన నిలబడి నామినేషన్ వేయాలని కోరారు. భారీ మెజారిటీతో గెలిపించుకునే సంఖ్యా బలం దళితులకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష

నవతెలంగాణ-లింగాలఘనపురం

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానా తప్పనిసరి అని ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. ఈస్ట్ గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన పచ్చితాల శ్రీనివాసరావు (32) లారీ డ్రైవర్ మద్యం సేవించి లారీ నడుపుతుండగా ఎస్సై బి.ప్రవీణ్ కుందారం క్రాస్ రోడ్ వద్ద ఆ వ్యక్తికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చెయ్యగా మద్యం తాగినట్లు తేలగా ఆ వ్యక్తిని కోర్టు కానిస్టేబుల్ నరేష్ కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకటరామ్ నర్సయ్య ఆ వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష 1500 రూపాయల జరిమానా విధించారు.

మండల కేంద్రంలోనే సమీకృత కార్యాలయాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూరు మండల కేంద్రంలోనే ప్రజా పరిపాలన విభాగపు సమీకృత కార్యాలయాలు నెలకొల్పేలా సహకారం అందించాలని చిల్పూర్ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, గతంలో సాగునీరు, వ్యవసాయానికి సరైన కరెంటు లేక, ఎరువులు విత్తనాలు అందక రైతుకు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యేవారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన చిల్పూర్ మండల అధ్యక్షురాలుగా తన



కు అవకాశం రావడం ఎంతో తృప్తిని ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, అపార అనుభవం గల నాయకులు కడియం శ్రీహరి రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. మండలం ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు మండల కేంద్రంలో చేశామని, వారు వస్తూనే రూ. 65కోట్ల పనులు తీసుకురావడం పట్ల ఈ ఎల్లవేళలా ఋణపడి ఉంటామని, అనేక సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ఎన్ఆర్ఈజీఎస్, సీడీఎఫ్ ద్వారా రూ. 40 లక్షల పనులు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా ఈ మండల కేంద్రంలో అధికారిక కార్యాలయాలు నిర్మించే దిశగా తోడ్పాటు అందించాలని కడియంను కోరారు. గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్ళే దారి సుమారు 2 కిలో మీటర్ల మేరకు బీటీ రోడ్డు మంజూరీ అయ్యేలా సహకారం కావాలని కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ కడియం అన్ని కార్యాలయాలు మండల కేంద్రంలో ఉండాలనేది న్యాయమైన డిమాండ్ అని, ఎమ్మెల్యేగా తాను గెలిచిన ఒక ఏడాదిలోపే మండల కాంప్లెక్స్ భవనాల ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో ఎంపిపి సరితా బాలరాజు, ప్రజలు కడియంకు కృతజ్ఞతలు తెలిపారు.

చెట్టు పైనుంచి పడి గీత కార్మికునికి గాయాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుదే శ్రీనివాస్ తాటి చెట్టు పైనుంచి కింద పడి తీవ్రగాయాలైనట్లు కేజీ కేఎస్ జిల్లా కార్యదర్శి గౌస్ వెంకన్న తెలిపారు. మంగళవారం మానుకోట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శ్రీనివాసులు గీత కార్మిక సంఘం తరపున వెంకన్న పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుదే నాగన్న, కృష్ణ, మహేష్, సురేష్, సాయి పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల జాబితా పై అభ్యంతరాలు తెలపండి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళ శిశు వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మహబూబాబాద్‌లోని డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ (కాంట్రాక్ట్ ప్రాతిపదికన) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నటువంటి అభ్యర్థుల విద్యార్హతలు, స్థానికత, అనుభవమును బట్టి అర్హుల/అనర్హుల జాబితాను జిల్లా సంక్షేమ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ఉంచడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 27,28 తేదీలలో జిల్లా సంక్షేమ కార్యాలయంలో అభ్యర్థుల యొక్క అభ్యంతరాలు స్వీకరించబడతాయని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో షార్ట్ లిస్టెడ్ అభ్యర్థులకు తదుపరి సమాచారం అందజేసి ఇంటర్వ్యూలు నిర్వహించబడునని పేర్కొన్నారు.

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

గణేష్ నిమజ్జనం సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువును సందర్శించి నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ చంద్ర మోహన్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు చర్యలు నిర్వహిస్తుందని మున్సిపల్ శాఖ అధికారులు నిర్వాణ ఏర్పాట్లు సమీక్షిస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించాలని, భారీకేడు ఏర్పాటు చేయాలని, నిమజ్జనం ప్రాంతమంతా లైటింగ్‌తో ఉండాలని, నిరంతరం విద్యుత్ సరఫరా కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 200కు పైగా విగ్రహాలు ఉన్నట్లు పేర్కొన్నారు. విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసేందుకు రెండు క్రేన్‌లను ఏర్పాటు చేయాలని అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కమిటీ సభ్యులు సహకరించాలని బార్కేడు దాటి ఎవరిని లోనికి రానీయరాదని కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ అలివేలు, ఆర్ అండ్ బి అధికారి తానేశ్వర్, డీఎస్పీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ డీఈ విజయ్, నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, సీఐ సతీష్, తాసిల్దార్ ఇమ్మానియేల్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డిఈ ఉపేందర్, కౌన్సిలర్ మార్నేని వెంకన్న పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ-నరసింహులపేట

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై సతీష్ అన్నారు. మంగళవారం విఘ్నేశ్వర భక్తబృందం ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ఎస్సై,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగణపతి నిమజ్జన సమయంలో మహిళలపట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అపరిచితులు కనబడితే పోలీసు వారికి తెలియజేయాలని ఎస్సై మండల ప్రజలను కోరారు. ఎలాంటి గొడవలు లేకుండా విఘ్నేశ్వరుని నిమజ్జనం రోజు చెరువులో గాని ఏట్లో గాని వెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం అధ్యక్షులు కల్లెడ అభినయ్, కొండపర్తిని రమేష్, సిహెచ్ విక్రమ్, కే.జగదీశ్వర్, మధు, బత్తుల రమేష్, శ్రీనివాస చారి పాల్గొన్నారు.

పేదలకు అండదండగా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు అండదండగా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకంతో కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతోందన్నారు. సీఎం కేసీఆర్ సహాయంతో పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని, ఆడపిల్లల తల్లితండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశ్యంతో సిఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపాలి : గునిగంటి మోహన్

నవతెలంగాణ-నర్సింహులపేట

గత 16 రోజుల నుండి అంగన్వాడీల చేపడుతున్న నిరవధిక సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడం వలన సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు సతీష్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్లపై చర్చలు జరపాలన్నారు. ప్రభుత్వంలో ఎందుకు స్పందన రావడంలేదని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమ్మె చేపడుతున్న అంగన్వాడీలతో చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, సిపిఎం పార్టీ అంగన్వాడి ఉద్యోగులకు ఆయాలకు మేము మదతు ఇస్తామని వారు తెలిపారు.

శివ పార్వతి గోశాల ఆధ్వర్యంలో గేదెల పంపిణీ

నవతెలంగాణ-నరసింహులపేట

నర్సింహులపేట మండలంలోని వస్త్రం తండా చెందిన రైతులకు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా మంగళవారం రైతులకు ఉచితంగా 10 మంది రైతులకు 20 కోడెదూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ రైతు వ్యవసాయ రంగంలో ఆదుకోవడం భరోసా కల్పించడం రైతుకు పశుసంపదను అందించడం కంటే ఇక గొప్ప సంపదలేదని, రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించుకుని అధికమైన దిగుబడులు పొందవచ్చు అని, పెస్టిసైడ్స్ వాడడం వలన భూమి సారవంతం దెబ్బతిని రానున్న భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారమవుతామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దుర్గం రోజా, కటికనేని శ్రీధర్, గ్రామ సర్పంచ్ సీతారాంనాయక్, గోశాల ప్రతినిధులు సుధాకర్ నాయక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసేందుకు పకడ్బందీగా గణేష్ ఏర్పాట్లు చెస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం నిమజ్జనం ఏర్పాట్లను కమిషనర్ సరస్వతి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోను గొటి సోమేశ్వరరావు, సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర జరిగే రహదారులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. శోభాయాత్ర మార్గంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడతామని, చెరువులో గుంతలను పూడిపించడం జరిగిందన్నారు. చెరువు దగ్గర, చెరువులో భారీ కేడింగ్, లైటింగ్ అరేంజ్మెంట్, విగ్రహాలను చెరువులో వేయడానికి గజ ఈతగాండ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరు చెరువు లోపలికి వెళ్లకుండా విగ్రహాలను గజ ఈతగాండ్లకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీష్, మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ భూసాని రాము, గజానంద్, కొలుపుల శంకర్, నాయకులు గుండాల నరసయ్య, నాగరాజు, దొంగరి శంకర్, అనిల్, జై సింగ్, కుర్ర శ్రీనివాస్, రవి, జంప, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ మండల అధ్యక్షులు కిరణ్‌కు సన్మానం



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల తుడుం దెబ్బ అధ్యక్షునిగా ఎన్నికైన గూడూరు మండలం మట్వాడ గ్రామానికి చెందిన లింగాల కిరణ్ కుమార్‌ను గ్రామసర్పంచ్ ఈసం సంధ్య సూర్యానారాయణ, గ్రామ దొర బిజ్జ పొట్టయ్య, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు రేగ వెంకటేశ్వర్లు, గ్రామ బారాస అధ్యక్షుడు ఆలకుంట వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అన్ని సంఘాలను కలుపుకొని ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తానని, ఆదివాసీ యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు కలిపించేలా కృషి చేస్తానని, నాకు జన్మనిచ్చిన మట్వాడ గ్రామ పేరు ప్రతిష్టలను కాపాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పేసా కమిటీ గ్రామ అధ్యక్షుడు బిజ్జ నర్సయ్య, రైతు కో ఆర్డినేటర్ పొనక శ్రీనివాస్, గ్రామ కో ఆప్షన్ మెంబర్ ఎండీ జాఫర్, ఆర్ఓఎఫ్ఆర్ కమిటీ కార్యదర్శి రేగ సురేందర్, గ్రామ పెద్దలు తీగల సాగర్ రావు, ఈసం వెంకటేశ్వర్లు, రేగ శ్రీనివాస్, మేడ దయాకర్, ఎలుగొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అభినందనసభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మరిపెడ

ఈనెల 30న తెలంగాణ వర్కింగ్ ఆఫ్ జర్నలిస్టు యూనియన్ టుయూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గ అభినంద సభను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మరిపెడ మండల కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం మరిపెడలో ఆహ్వాన పత్రికలను జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్యలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఏర్పడిన నూతన జిల్లా కార్యవర్గానికి మరిపెడలో అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు సత్తార్ పాష, ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పి.చంద్రశేఖర్ తెలిపారు. 30న జరిగే అభినందన సభకు స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని జర్నలిస్టు సోదరులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా, మండల ఉపాధ్యక్షులు తిరు మల రావు, గోవర్ధన్, సహాయ కార్యదర్శులు వేణు, షాన్ వాజ్, కమిటీ సభ్యులు తిరుపతి నాయక్, శ్రీనివాస్, పోస్ట్ వెంకన్న, లక్ష్మీనారాయణ, వెంకన్న, ఉప్పలయ్య, శ్రీ కుమార్, సురేష్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ నాయకులు యాదగిరి గౌడ్

నవతెలంగాణ-తొర్రూరు

రాజ్యాధికారమే లక్ష్యంగా గౌడులు ఉద్యమించాలని, గౌడలను విస్మరించిన పార్టీలకు వచ్చే ఎలక్షన్లలో తగిన బుద్ధి చెప్పాలని, అక్టోబర్ 1న గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. మంగళవారం తొర్రూర్‌లోని విశ్రాంతి భవనంలో మహబూబాబాద్ జిల్లా గోపా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న గౌడలకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు అసెంబ్లీ జనరల్ స్థానాల్లో ఖచ్చితంగా ఒక్క సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో గౌడలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం గౌడలను విస్మరించిందని దుయ్యబట్టారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గౌడలను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో కొన్ని సామాజిక వర్గాలకే ఎక్కువ సీట్లు ఇచ్చి గౌడులకు ఒకే కార్పొరేటర్ సీటు కేటాయించడం సిగ్గుచేటని విమర్శించారు. అక్టోబర్ 1నహనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్‌లో జరిగే గౌడ గర్జన సభతో అన్ని రాజకీయ పార్టీలకు భయం పుట్టుకురావాలన్నారు. గౌడ గర్జన ఒక లక్ష మందితో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం గౌడ గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ జిల్లా నాయకులు దూలం శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, కోటగిరి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగపూరి అశోక్, రాయపల్లి అశోక్, తాళ్లపెల్లి ఏమద్రి, మేరుగు రమేష్, పంజలా శ్రీకాంత్, చీకటి వీరన్, బోలాగని రవి, పులి సతీష్, పల్లె దయాకర్, పంజల బుచ్చిరాములు, నకరికంటి మోహన్, చింత రమేష్, పంజల మధు, ఏరుకొండ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

36 కోట్లతో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు

28న మంత్రి హరీష్ రావు శంకుస్థాపన



నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు పర్యటనను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం మరిపెడ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండల కేంద్రంలో ఈనెల 28వ తేదీన రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా సుమారు 36 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి పనులను పర్యవేక్షించారు. రాష్ట్ర మంత్రి హరీష్ రావు రాకను పురస్కరించుకుని ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీపీ అరుణ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ సింధూర, జెడ్పిటిసి సభ్యురాలు తేజావత్ రవీందర్ నాయక్, ఆర్డీవో నరసింహారావు, ఆర్ అండ్ బి అధికారి తానేశ్వర్ టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ అధికారి ఉమా మహేష్, జిల్లా వైద్యశాఖ అధికారి అంబరీష్ ఎంపీడీవో ధన్సింగ్ తాహసిల్దార్ సైదులు,క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, మున్సిపల్ కమిషనర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్

వాట్స్ యాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అసత్యప్రచారాలు చేస్తు గ్రామం లో ప్రజల మధ్య అశాంతిని రాజేస్తున్న చర్లపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ అమీర్ పై కేసు నమోదు చేసినట్లు డిఎస్పి జి.వెంకటేశ్వర బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసు యందు మంగళవారం ఎండీ అమీర్ నుండి అసత్య ప్రచారానికి ఉపయోగించిన మొబైల్‌ను సీజ్ చేయడం జరిగిందని, ఆతనికి అసత్య ప్రచారంను తయారు చేసి ఇచ్చిన వ్యక్తిని కుడా గుర్తించినట్లు డిఎస్పి తెలిపారు. ఎవరైన అసత్య ప్రచారాలతో విభేదాలను లక్ష్యం చేసుకొని గ్రామాలలో అశాంతిని సృష్టిస్తే కేసులు నామోదు చేయబడుతాయని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-గూడూరు

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ లు అన్నారు. మంగళవారం లైన్ తండా, మర్రి మిట్ట గ్రామ కమిటీలు వేశారు. లైన్ తండా అధ్యక్షులు అజ్మీర మాన్ సింగ్ ఉపాధ్యక్షులు దారావత్ రమేష్, బోడ చంద్రు, ప్రధాన కార్యదర్శిఅజ్మీర రవి, మర్రి మిట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు తాటి సునీల్, ఉపాధ్యక్షులు పూణెం ఎర్రన్న, ప్రధాన కార్యదర్శిబానోతు వీరన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ ప్రెసిడెంట్ రసూల్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, మండల నాయకులు వాంకుడోత్ కొమ్మలు,సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, గోపగాని యాదగిరి, సూర గంగయ్య, గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నర్సింహులపేట

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుండాల బిక్షం తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాంచంద్రనాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, ఎరనాగి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాస రోజు రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు కాస యాకన్న, కొంపల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి తదితరులు ఉన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం : సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పట్టుకొమ్మలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని పెద్దవంగర, వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన ధర్మారపు వీరన్న, ముత్తినేని కమలమ్మ ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహకారంతో మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవరావు, ప్రధాన కార్యదర్శి కందుల యాకరాజు, మండల పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, పూర్ణచందర్, గ్రామ యూత్ అధ్యక్షుడు చిలుక సంపత్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు ధర్మారపు వెంకన్న, సతీష్ రెడ్డి, చంద్రమౌళి, ఐలయ్య, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకురాలు దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్, బండారి వెంకన్న, జాటోత్ వెంకన్న, ఎస్కే సైదులు తదితరులు ఉన్నారు.

కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం

నవతెలంగాణ-గూడూరు

కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. మంగళవారం గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కెజిబివి సందర్శించారు. ఈ సందర్భంగా చుంచు శ్రీశైలం మాట్లాడుతూ కెజిబివిలలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతన స్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సెలవు నిబంధనలు, హెల్త్ స్కీం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మహబూబ్ అలీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రావలసిన బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం వల్ల బడుల్లో వంట నిలిచిపోయే పరిస్థితులు నెలకొన్నాయని, అడ్వాన్స్ బిల్లులు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్, మండల అధ్యక్షులు సోమ రవి, జిల్లా కౌన్సిలర్ గోనె కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారీ చాకలి ఐలమ్మ : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ నని జిల్లా కలెక్టర్ శశాంక కొనియాడారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు సంఘాల నాయకులతో నిర్వహించిన చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి మహోత్సవానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చిత్రపటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. రజకుల జీవనో పాధిని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మోడల్ ధోబి గార్డ్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని తొర్రూరు మహబూబాబాద్ మున్సిపాలిటీలలో ఒక్కొక్క దోబీ ఘాటును రెండు కోట్లతో నిర్మించడం జరుగుతుందని, మోడల్ ల్యాండ్రీ ఎలక్ట్రికల్‌తో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఏమైనా సమస్యలు ఉంటే శాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు. లబ్ధిదారులకు న్యాయం జరిగేందుకే వీరుల త్యాగాల ఫలితాలు ప్రత్యేక రాష్ట్రంగా అవతరించేందుకు దోహదపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, రజక సంఘ నాయకులు గోపాల్, శ్రీనివాస్, పద్మ చంద్రయ్య, గోపి, బీక్షపతి, వెంకన్న, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీరత్వానికి నిదర్శనం వీరనారి అయిలమ్మ పోరాటం : ఎస్పీ చంద్ర మోహన్

తెలంగాణ మహిళల వీరత్వానికి నిదర్శనం వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ వీరనారి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ సబ్బండ వర్గాలకు, మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచారని, పేదల తరుపున పెత్తందారులతో పోరాడిన ఐలమ్మ తెలంగాణ మహిళ వీరత్వానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి ఎందరో తెలంగాణ ప్రాంత పోరాట యోధులను ప్రత్యేక రాష్ట్రం సాధించడం ద్వారానే స్మరించుకోవడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్ఐ భాస్కర్, సొమ్మాల్లు, డీసీ ఆర్బి, ఐటీ, ఎస్బి ఇన్స్పెక్టర్ నరేందర్, శ్రీనివాస్, రమా కాంత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమయ్య

తొర్రూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అమర వీరుల స్థూపం వద్ద ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దొరలు దేశ్‌ముఖ్‌ల ఆగడాలకు ఎదురొడ్డి పోరాటం సాగించిన చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పోరాటంఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు అలిసేరి రవి బాబు, బొమ్మనబోయిన కుమార్, మంగళపళ్ళి యాకయ్య, పైండ్ల రాజేష్, జలగం రవి, గంధం రాజు, కాగు నవీన్, నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ, అశోక్, యాకన్నగౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 128వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై గండ్రాతి సతీష్ పాల్గొని మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, ఏఎన్ఎం విజయ, బీఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షులు మారపంగు వీరన్న, దస్రు వెంకన్న పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ సింగ్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం ఆమె గురించి విద్యార్థిని విద్యార్థులకి తెలియజేశారు. కళాశాల తెలుగు అధ్యాపకులు నరేందర్ చాకలి ఐలమ్మ యొక్క సేవలను విద్యార్థులు వివరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ సింగ్, ఎన్ఎస్ఎస్ పీవో సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కొత్తపేట-గంధంపల్లి గ్రామ పంచాయతీలో వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇల్లందు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి మెస్సు ఉషారాణి ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఉషారాణి మాట్లాడుతూ ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కొత్తపేట-గంధంపల్లి కోశాధికారి మాచర్ల వెంకన్న, మాచర్ల సైదులు, పసల్లాది సత్యం, కందగట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ సమస్యలపై... చలో కలెక్టరేట్ ఉద్రిక్తం

కలెక్టరేట్‌కు రాకుండా పలుచోట్ల అరెస్టులు
అంగన్వాడీలకు సీపీఎం, సీపీఐ మద్దతు

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడి సమ్మె 16వ రోజుకు చేరిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో చలో కలెక్టరేట్ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆపడం కోసం పోలీసులు వివిధ మండలాల నుండి తరలివస్తున్న అంగన్వాడీలను ఆయా పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసి నిర్బంధించారు. అయినా పోలీసులను తప్పించుకొని 500 మంది అంగన్వాడీలు మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌ను అరెస్ట్ చేయడానికి పోలీసులు ప్రయత్నించగా అంగన్వాడీలు అడ్డుకున్నారు. అంగన్వాడీలకు పోలీసులకు తోపులాట ఘర్షణ నెలకొంది. జిల్లా వ్యాప్తంగా మహబూబాబాద్ వస్తున్న అంగన్వాడీలను పోలీసులు అడ్డుకొని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంగన్వాడీలో మానుకోట చేరకుండా మహబూబాబాద్ చుట్టూ మరిపెడ, ఇల్లెందు, నర్సంపేట, కేసముద్రం, తొర్రూరు రహదారులలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అంగన్వాడీలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. మిగిలిన అంగన్వాడీలు పోలీసులను తప్పించుకొని మానుకోట తహసిల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అక్కడి నుండి కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరిన అంగన్వాడీలను బంధం కట్ట వద్ద పెద్ద ఎత్తున మోహరించి పోలీసులు నిలువరించారు. దాంతో వారు అక్కడే రాస్తారోకోగా రోడ్డుపై బైఠాయించారు. ఈ సమ్మెకు మద్దతు తెలియజేయడం కోసం వచ్చిన సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 16 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్వాడీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,మహిళా కార్మికులను రోడ్డున పడేసిన ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపేందుకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. ఉద్యోగులుగా గుర్తించకుండా పని చేసినంత కాలం గౌరవ వేతనంతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికి అంగన్వాడీ సమ్మె సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించినా, తక్షణమే సమ్మెలో ఉన్న యూనియన్‌లను చర్చలకు పిలవకపోయినా అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్, సీపీఐ ఎంఎల్ నాయకుడు బుజ్జి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురనేని రాము, ప్రజా సంఘాల నాయకులు నర్రా శ్రావణ్, కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, పెరుగు కుమార్, కందునూరి శ్రీనివాస్, దుండి వీరన్న, పోతుగంటి మల్లయ్య, దాసరి మల్లేష్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, మామిళ్ళ సాంబలక్ష్మి శంకర్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు స్నేహ బిందు, బి.సరోజ, చిరా లక్ష్మీనరసమ్మ, శైలజ నీలాదేవి, జ్యోతి, పద్మ, అండాలు, వీరలక్ష్మి రఫియా, మల్లికాంబ, లలిత, సౌమ్య పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

చైర్మన్‌కు రజక సంఘం వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో తెలంగాణ ఉద్యమ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని పట్టణ రజక సంఘం నాయకులు దుగ్గి గోపాల్ కోరారు మంగళవారం మహబూబాబాద్‌లో చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ రజక వత్తిదారుల కోసం ఆధునిక దోబీ ఘాట్లు నిర్మిస్తున్న చైర్మన్కు పాలక మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. చైర్మన్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, దుగ్గి చంద్రయ్య, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-తొర్రూరు

ఎవరికి ఏమైతే మనకేంటి అనుకునే సంకుచిత భావం కలిగిన ఈ రోజుల్లో గాయాల పాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు ఓ ఉపాధ్యాయుడు. డివిజన్ కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల రోడ్డు ఎదురుగా రెండు బైకులు ఢీ కొనగా ఇనుగుర్తి గ్రామానికి చెందిన సంజయ్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. తల పగిలి రక్తమోడుతున్న ఆ వ్యక్తిని రోడ్డుమీద ప్రజలు గుమిగుడి చూస్తున్నారే తప్ప ఆసుపత్రికి తరలించే యత్నం చేయలేదు. ఆ సమయంలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్తున్న రాయిపెల్లి యాకయ్య హుటాహుటిన అటుగా వెళుతున్న ఆటోను ఆపి స్థానికుల సహకారంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించాడు. ఆయనకు స్థానిక ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజు, ఇద్దరు యువకులు సహకరించారు.ప్రాథమిక చికిత్స చేయించి అనంతరం అంబులెన్స్‌లో తీసుకెళ్లి సిటీ స్కాన్ చేయించాడు. ఈలోపు సదరు గాయపడిన వ్యక్తి తల్లిదండ్రులకు సమాచారం అందించి వారు వచ్చేంతవరకు ఉపాధ్యాయుడు వేచి ఉన్నాడు. క్షతగాత్రునికి ఆసుపత్రిలో చేయూత అందించి ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టడాడు. గాయపడిన వ్యక్తి ఇనుగుర్తి గ్రామానికి చెందిన సంజయ్‌గా గుర్తించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్న యువకుడి పరిస్థితి నిలకడగా ఉంది. సంజయ్ తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు యాకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు



నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని ఐదు జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భాధ్యతలు స్వీకరించారు. పెద్దవంగర గెజిటెడ్ హెచ్ఎంగా శ్రీనివాస్ ఇటీవల బదిలీల్లో బాగంగా మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల నుండి ఇక్కడికి వచ్చారు. వడ్డె కొత్తపల్లి గెజిటెడ్ హెచ్ఎంగా శేషవల్లి, బొమ్మకల్లు గెజిటెడ్ హెచ్ఎంగా లీల శోభారాణి, చిట్యాల గెజిటెడ్ హెచ్ఎంగా విజయ్ కుమార్, అవుతాపురం గెజిటెడ్ హెచ్ఎంగా కళాధర్ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదోన్నతిపై హెచ్ఎం భాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామని చెప్పారు. ఈ సందర్భంగా హెచ్ఎంలకు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పూలగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

కాంగ్రెస్ గ్యారంటీ కార్డును కచ్చితంగా అమలు చేస్తాం : పరమేశ్వర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

ప్రజలకు ఏదైనా హామీ ఇస్తే కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డును కచ్చితంగా అమలు చేస్తుందని ఏఐసీసీ నేత మహబూబాబాద్ పార్లమెంట్ పరిశీలకుడు పరమేశ్వర్ నాయక్ అన్నారు.మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సభకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత పరమేశ్వర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు నియోజకవర్గ ఇన్చార్జ్ జాటోత్ రామచంద్రనాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కగూడలో జరిగిన బహిరంగ సభలో సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డు పథకాలను ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేయాలని లక్ష్యంతో నియోజకవర్గాల వారీగా సభలు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పరమేశ్వర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి, నియోజవర్గ ఇన్చార్జి, పీసీసీ సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, జిల్లా అధికార ప్రతినిధి బండి శ్రీనివాస్,మరిపెడ మున్సిపాలిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు అప్సర్ , రవి కిరణ్, ఐలుమల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి

అక్టోబర్ 5న కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి, లబ్ధిదారులందరికీ గొర్ల పంపిణీ వెంటనే చేయాలని, అక్టోబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతరం గ్రామ సొసైటీ సమావేశం సొసైటీ అధ్యక్షులు కోడి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి ఇప్పటి వరకు మహబూబాబాద్ జిల్లాలో 4000 మంది లబ్దిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలుగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. నెల్లికుదురు గ్రామంలో 45 మంది లబ్దిదారులు ఒక్కొక్కరికి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీశారని,బంగారం కుదవబెట్టి అప్పులు తెచ్చి డీడీలు చెల్లించారన్నారు. గోర్ల పంపిణీ చేయడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల వారు గొర్రెలు వస్తాయో రావు అని ఆందోళన చెందుతున్నారు. గొర్రెలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేను కలవగా గ్రామంలో ఉన్న యాదవులు అందరూ బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తానని ప్రమాణం చేయాలని అంశాలు పెడుతున్నాడని వారు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల మంత్రుల ప్రమేయం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యం లేకుండా గొర్రెలు పంపిణీ చేయాలని లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తేదీన జరిగే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు గండ్రకోటి కుమార్ స్థానిక కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, గ్రామ పెద్ద గొల్ల మానక శీను, పతంగి మహేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు బత్తుల కృష్ణ, కొంపల్లి వీరన్న, వెంకన్న, గుండ్ల రామచంద్ర, గడుదూల అనిల్, చిత్తరి లాలయ్య, లింగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



టీఎస్పీఎస్సీ బోర్డును తక్షణమే రద్దు చేయాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గ్రూప్-1 ఉద్యోగాల నియామకం కోసం నియమ నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు నిర్వహించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును తక్షణమే రద్దు చేసి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతుందని, దశాబ్ద కాలంపాటు గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలు జరపకుండా కాలయాపన చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిసారి నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలు లీకేజ్ చేయటం వల్ల నిరుద్యోగులు చాలా నష్టపోయారని,మళ్లీరెండో దఫా కూడా రద్దు చేయడం అభ్యర్థులకు ఎంతో విలువైన సమయం, డబ్బులు వృథా అయ్యాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ పరీక్షల రద్దు వల్ల ఇప్పటికే ఉద్యోగాలు రాక నిరాశ నిస్పృహలతో ఉన్న నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ పరీక్షల రద్దుకు కారణమైనటువంటి వారి పై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంతోష్, మధు, భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం...

కేసముద్రం మండలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.గడచిన 18 నెలల కాలంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 ఎగ్జామినేషన్లో అనేక అవకతవకలు జరిగాయని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మిట్ట గడుపుల యాకూబ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కంకాల బీరయ్య, కొట్టం చరణ్ రెడ్డి, ఇనుగుర్తి టౌన్ అధ్యక్షులు అజయ్, కేసముద్రం మండల ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, భూక్యారం తండా అధ్యక్షులు జాటోత్ రమేష్, దన్నసరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, కేసముద్రం గ్రామ యూత్ అధ్యక్షులు ఎన్నమల మహేందర్, గుండు గోపాల్, గుండెపురి వెంకన్న, కనుకుల రాంబాబు, పరంకుశ శ్రీహరి, అజ్మీర రమేష్, ఆంగోతు అనిల్, మెంతుల నవీన్, భూక్య బద్రు, కురిమిళ్ళ భార్గవ్, భూక్య రాజేష్, భూక్య సిద్ధు, వీరన్న, వెంకన్న, మహేందర్, సురేష్, దేవేందర్, గంధం సంతోష్, బబ్బులు, సందీప్, బుర్ర ప్రభాకర్, చిరుత రమేష్ ,పరమేష్, సందీప్, చిట్టా అశోక్, జానీ పందుల సురేష్, మిట్టకంటి నరేష్ రెడ్డి, పసునూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం : కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

దేశవ్యాప్తంగా వివిధ కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలను పెంచి పోషిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఎక్కుపెట్టాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిఅన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు ప్రచార ప్రజా చైతన్య కార్యక్రమాన్ని సిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది.అందులో భాగంగా మంగళవారం తొరూరులోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో కాలం చెల్లిన మధ్యయుగాల నాటి మూఢ అంధ విశ్వాసాలను పాలకవర్గ పార్టీలే ముందుకు తీసుకురావడం అశాస్త్రీయమన్నారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజలు పరిపాలిస్తున్న బిజెపి, టిఆంఎస్ ప్రభుత్వాలు మూఢనమ్మకాలను, కుల మతోన్మాదాలను పెంచడానికి చూస్తున్నశక్తులకు ప్రోత్సాహనివ్వటం సరికాదన్నారు. అనంతరం ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు కుల నిర్మూలన ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్రదర్శనలు, సదస్సులు సమావేశాలు, గ్రూప్ మీటింగ్, జనరల్ బాడీ విస్తృతంగా జరపాలన్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు ఉడుగుల రాములు అధ్యక్షత వహించగా డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య, పాడియా బీకాం, గద్దల వెంకటయ్య, లింగాల లింగాచారి, కేశవులు, బాబు, మల్లేష్, ధరావత్ సంతోష్, బీమా, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్

నవతెలంగాణ-కురవి

అంగన్వాడీల హక్కుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న వారిపై పోలీసుల అక్రమంగా అరెస్టులు చేయడం అ ప్రజాస్వామికమని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లీడి కోటయ్యలు ప్రభుత్వాన్ని విమర్శించారు. అంగన్వాడీల హక్కుల కోసం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో 15 రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్వాడీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో అంగన్వాడీలను పోలీసులు అడ్డగించి అక్రమ అరెస్టులు చేయడంతో అంగన్వాడీలకు మద్దతుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లపై చర్చలు జరిపి ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రతతో పాటు,కనీస వేతనం, పెన్షన్, గ్రావిటీలు అందే విధంగా ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రకటన విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐటియు మండల కార్యదర్శి దుండి వీరన్న, అంగన్వాడీలు పుష్ప, రాములమ్మ జ్యోతి, సంపూర్ణ, శారద, రూప, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



శ్రమజీవుల పొట్ట కొడుతున్న అటవీ అధికారులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వ్యవసాయంలో నిరంతరం శ్రమించి దేశానికి అన్నంపెడుతున్న కష్ట జీవుల సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని, అటవీ అధికారులు శ్రమజీవుల పొట్టలు కొడుతున్నారని జిల్లా నాయకులు కుర్ర మహేష్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం గోడిశాల వెంకన్న అధ్యక్షతన మంగళవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం మండలాల్లో ఎర్రటి ఎండల్లో తునికాకు ఏరిన కూలీల బోనస్ డబ్బులు కాజేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం పేదలు పోరాటాలు చేస్తే ఉద్యమాన్ని నీరుగార్చి ఇళ్ల స్థలాలు ఇస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోజు పెట్టడం విడ్డూరమన్నారు. గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఎదురుచూసిన భూ అక్రమనకు దిగినాక ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తున్నాము అని మభ్యపెడుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ జాడలేదు గృహలక్ష్మి గూడు లేదన్నారు. రాబోయే రోజుల్లో పేదలు సంఘటిత ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, సాయిలు, సూరయ్య, జానీ, వెంకన్న, రాజు, శ్రీను, మురళి, నరసయ్య పాల్గొన్నారు.

ముక్తార్ పాషా ఆశయ సాధనకు కోసం పోరాడాలి

నవతెలంగాణ-గార్ల

ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏజెన్సీలో ప్రతిఘటన పోరాట పందాను సజీవంగా నిర్మించేందుకు ప్రజాక్షేత్రంలో దృఢంగా నిలబడిన విప్లవ కమ్యూనిస్టు నాయకుడు ముక్తార్ పాష ఆశయసాధనకొరకు కృషి చేయాలని మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు అన్నారు. న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు ముక్తార్ పాష 3వ వర్ధంతిని మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో న్యూడెమోక్రసి పార్టీ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఆదివాసి భూమి హక్కుల రక్షణకు, ఏజెన్సీ ప్రజల అభివృద్ధి కోసం జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించి వారికి అండగా నిలిచారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను బలపరిచిన పాషాన్న ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచారని, పాషాన్న ఆశయా సాధన కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు గౌని భద్రయ్య, గౌని మల్లేశం, రంగారావు, శ్రీరాములు, మల్లేశం, రమేష్, యం.మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలో రూ.5లక్షల ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మా ణానికి మంగళవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగని దేవేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రరెడ్డి, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తిక్క సంపత్, శనిగరపు రాజేందర్, కట్ల శంకరయ్య, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు గాజర్ల చింటూ, బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై మచ్చ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం



విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. మంగళ వారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావుపూలే పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమతా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ జాబితా రూపొందించాలి

ఎలెక్టోరల్ రోల్ అబర్వర్ ఈ శ్రీధర్

నవతెలంగాణ-భూపాలపల్లి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటర్ జాబితా రూపొందించడంకీలకమని, నకిలీ ఓట్లు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అధికారులు కృషి చేయాలని ఎలెక్టోరల్ రోల్ అబర్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ శ్రీధర్ అన్నారు. మంగళవారం జెన్‌కో సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ఆయన పాల్గొని మాటా డారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటరు జాబి తా చాలా కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవకాశం కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం రూపొందిస్తున్న ఓటరు జాబితాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అధికంగా ఓటర్ నమోదు చేసిన పోలింగ్ కేంద్రాలను, అధికంగా ఓటర్ల తొలగింపు జరిగిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అక్కడ ఓటరు జాబితాలో జరిగిన మార్పులపై మరోసారి సమీక్షించాలని సూచించారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల ఓట్ల వివరాలు ఓటర్ల జాబితాలో నమోదై ఉన్నాయా, లేవో మరోసారి పరిశీలించాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. ఎన్నికల సమయంలో వివిధ అధికారులు పరిశీలనకు సిద్ధం కావాలని సూచించారు. ఓటరు జాబితాకు రూపకల్పనకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశాలు వివరాలు, మినెట్స్ కాపీ వివరాలు ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. సంబం ధిత రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలో ఒక అసెంబ్లీ నియోజకవర్గం పరిధి ఎన్నికలు నిర్వహిస్తు న్నామని జిల్లాలో ఇప్పటివరకు 2లక్షల63వేల452మంది ఓటర్ల నమోదు జరిగిందని, 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధి ఓటరు జాబితా రూపకల్పన పర్యవేక్షణకు బూత్‌స్థాయి అధికారులను ఏర్పాటు చేశామని, 317 మంది బూత్ స్థాయి అధికారులను, ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేలా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయసు గల 7 వేల 591 మంది ఓటర్లను నమోదు చేశామని తెలిపారు. రెండో విడత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 11,905 దరఖాస్తులు స్వీకరించామని, నిర్దేశిత గడువులోగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టి ఆ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అర్‌డిఓ రమా దేవి , జెడ్పీ సీఈఓ విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపొందించాలి

ఎన్నికల నిర్వహణకు పారదర్శకమైన ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయాన్ని ఆయన పరిశీలించి రికార్డులను పరిశీలించారు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రమా దేవి, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, తహసీల్దార్ సతీష్‌కుమార్, డీటీ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



పటిష్టమైన ఓటర్ జాబితా సిద్ధం చేయాలి

తాడ్వాయి : పటిష్టమైన ఓటరు జాబితాను రూపొం దించాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ శ్రీధర్ అన్నారు. మంగళవారం తాడ్వాయి మండల తహసీల్దార్ కార్యాలయంను ఆయన సందర్శించి, ఓటర్ల జాబిత పై ఏఈఆర్ఓ, సూపర్వైజర్లు, బీఎల్ఓలతో సమీక్షించారు. ఓటర్ జాబితాలో 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్ల నమోదు, దివ్యాంగుల నమోదు, ఫారం నంబర్ 6 ద్వారా ఓటర్ల నమోదు, 7, 8 ద్వారా మరణించిన, డబల్ ఓటర్లు,శాశ్వతంగా వలస పోయిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను, చేసిన మార్పులు చేర్పుల తీరును పోలింగ్ అడిగి, రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ రవీందర్ పాల్గొన్నారు.



28న ములుగు జిల్లాలో
మంత్రి హరీశ్‌రావు పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ - ములుగు డెస్క్

ఈ నెల 28వ తేదీన ఆర్థిక, వైద్యాఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేయనున్న నేపథ్యంలో మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులతో కలిసి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ సమీపంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణ శంకుస్థాపన స్థలంను పరిశీలించారు. అనంతరం బండారుపల్లి రోడ్ తంగడి మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ స్థలిని మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ అలాం, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, జెడ్పీటీసీ హరిబాబు, డీపీఓ వెంకయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, తహసీల్దార్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చిట్యాల

ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ అనుకూలమైన పార్టీలకు చేరడం కోసం చేస్తున్న ప్రయ త్నంలో భాగంగా మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 50మంది బీఆర్ఎస్‌లో చేరినట్లు నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధాకర్ రెడ్డి తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిం చారు. వలబోజు నరేష్, మాదారపు రాజు, నేరెళ్ల ఓదెలు, గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం శీను, వార్డ్ మెంబర్ శివరాత్రి అనిల్, చింతనిప్పుల యశ్వంత్, దిలీప్, కుమార్, శ్రీనివాస్, రాకేష్, రాము, పర్లపెల్లి సాంబయ్య,చేరిపెల్లి దేవేందర్, మొగులోజు వంశీ, తదితరులు పాల్గొన్నారు.



కార్గో ద్వారా సరఫరా.. : సీడీపీఓ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని ఐసీడీఎస్ తాడ్వాయి ప్రాజెక్టులోని తాడ్వాయి సెక్టార్ పరిధి అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్టీసీ కార్గో ద్వారా మంగళవారం బాలామృతం, నూనె, తదితర పౌష్టికాహార పదార్థాలు సిడిపిఓ మల్లీశ్వరి ద్వారా సరఫరా చేశారు. అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో ఉన్నందున సీడీపీఓ మల్లీశ్వరి సూపర్వైజర్ల సహాయంతో అన్ని అంగన్‌వాడీకేంద్రాలకు సరుకులు సరఫరా చేశారు. పిల్లలకు పోషకాహారం అదేవిధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపంతో సమస్యలు

నవతెలంగాణ-మహాదేవపూర్

పౌష్టికాహార లోపంతో పిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయిన అంగన్‌వాడీ టీచర్ రవళి అన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండలం ఎనకపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలకు తల్లిపాల తోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్లు చెప్పారు. నాడు అట్టడుగు వర్గాల కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. టీసీడీవో శైలజ, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణిసిద్దు, బీఆర్ఎస్ నాయకులు పైడిపల్లి రమేష్ పాల్గొన్నారు.

ఐలమ్మది అలుపెరగని పోరాటం : ఎస్పీ

భూపాలపల్లి : భూమి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం చాకలి అయిలమ్మ (చిట్యాల అయిలమ్మ) అలుపెరుగని పోరాటం చేశారని, ఆమె ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు స్ఫూర్తి నింపారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేదల తరుపున పెత్తందారులతో పోరాడిన ఐలమ్మ తెలంగాణ మహిళ వీరత్వానికి నిదర్శనం అన్నారు. వారి ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ వి శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, జిల్లా పోలీస్ కార్యాలయ ఏఓ వసీమ్ ఫర్హానా, జిల్లా పరిధి సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ వీరవనిత ఐలమ్మ : డీఐఈఓ

తాడ్వాయి : భూమి, భుక్తి , వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములపై రజాకార్లపై ఉక్కు పిడికిలి బిగించిన ఓరుగల్లు పోరు బిడ్డ,తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ములుగు జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖ అధికారి(డీఐఈఓ) వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో ప్రిన్సిపాల్ రాంపాక అవిలయ్య అధ్యక్షతన చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యా ర్థులు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రిన్సిపాల్ అవిలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొమ్మల సంధ్య, లైబ్రేరియన్ రాములు, స్టాఫ్ సెక్రెటరీ బిక్షం, కిషన్, శ్వేత, రాజకుమార్, రాజు, శ్రీలత, నాగరాజు, హరికష్ణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.















ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

గణపురం : మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ వీరనారి సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. గణపురం రజక సంఘం సభ్యులు పసునూటి వెంకన్న, ఎన్నిండ్ల సమ్మయ్య వైనాల భాస్కర్, పసునూటి రాజు, నేరెళ్ల సారయ్య, పసునూటి శంకర్, ఎన్నిల శంకర్, రామడుగు నరేష్, పసునూటి వెంకటేష్, రాజు, శీను, మొగిలి, పసునూటి మన్నెమ్మ పాల్గొన్నారు.

మల్హర్‌రావు : తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో కొయ్యూర్ గ్రామంలో, రజక సంఘం ఆధ్వర్యంలో తాడిచెర్లలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలన్నారు. బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, యాదవ సంఘం కాటారం అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి పాల్గొన్నారు.

మహదేవపూర్ : చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మహా దేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రజక సంఘం జిల్లా నాయకులు చెన్నూరు వెంకటయ్య, డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

ఏటూరునాగారం ఐటీడీఏ : తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు చాకలి ఐలమ్మ పో రాట స్ఫూర్తిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలం గాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ భూస్వాముల ఆధిపత్యాన్ని ఐలమ్మ కూల్చివేసిందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, వలిబాబా, సర్దార్, ఖాజాపాషా, కిరణ్, చంద్రబాబు, బోజారావు, ప్రభాకర్, రాంబాబు, రామకష్ణ, యాదగిరి, కొమురయ్య, రమేష్, చిన్ని పాల్గొన్నారు.

ఆశాల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని తాసి ల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి అధ్యక్షతన నిరవధిక సమ్మె కొనసాగింది. కంపేటి రాజయ్య హాజరై నిరవధిక సమ్మె ప్రారంభించి మాట్లాడారు. అనేకసార్లు ధర్నాలు, సమ్మెలు చేసినా పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. గత్యంతరం లేక ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించు కున్నారన్నారు. ఆశ వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని కోరారు. ఆరు నెలల పీఆర్సీ బకాయిలు ఇవ్వాలని, కరోనా రిస్క్ అలవెన్స్ 16 నెలలవి ఇవ్వాలని, నాణ్యమైన డ్రెస్సులు ఇవ్వాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని అన్నారు. సమ్మెతో వారి సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడతారని వెంటనే ఆశ వర్కర్లను చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్స్ యూనియన్ పీహెచ్ఎస్ లీడర్లు, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమారి, ఘన్‌పూర్ పీహెచ్‌సీ నాయకులు రమక్క, సఫియా, చెల్పూర్ పీహెచ్‌సీ నాయకులు మమతక్క, ఆజంనగర్ పీహెచ్‌సీ నాయకులు యాకుబ్బి, సబ్ సెంటర్ లీడర్లు పాల్గొన్నారు.



ఏటూరునాగారం ఐటీడీఏ : ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు తలపెట్టిన సమ్మె రెండో రోజు కొనసాగింది. ముఖ్యఅతిథిగా దావూద్ హాజరై మాట్లాడారు. ఆశాలకు ఫిక్సడ్ వేతనం రూ.18వేలు ఇచ్చి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ప్రా ణాలను సైతం లెక్కచేయకుండా కరోనాను నియం త్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని, అవార్డులు కూడా ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రులకు వారి సేవలు గుర్తుకు రావడం లేదా అని ఎద్దేవా చేశారు. నాయకులు బొగ్గం సరిత, రామటెంకి అరుణ, మాదవి, స్వరూప, సరిత, వినోద, శారద, సాంబలక్ష్మి, కాళిక తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

గోవిందరావుపేట : ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా



ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పని భారం పెరిగిందని, చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.18 వేలు చెల్లించి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఆశ వర్కర్లు ఐక్యతతో డిమాండ్ల సాధనకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు కనకలక్ష్మి, కార్యదర్శి చంద్రకళ మాధవి, శ్యామల, రాధిక, కోమల, జానకి, అనిత రైతు సంఘం జిల్లా నాయకులు గుండు రామస్వామి కాప కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం రెండోవరోజు ఆశాలు నిరవధిక సమ్మె చేపట్టారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ఆసుపత్రిలో చేరే వరకు,పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల చిన్నారుల వరకు టీకాలు వేయించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, క్షయ వ్యాధులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడంతోపాటు ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి పథకంలో తాము సేవలందిస్తున్నామన్నారు. వెంటనే తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.



తైక్వాండో విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల క్రీడాకారులు తైక్వాండో కరాటే పోటీల్లో గెలుపొందగా మంగళవారం ఐటీడీఏ పీఓ అంకిత్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈనెల 25వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో తెలంగాణ రాష్ట్రస్థాయి తౌక్వాండో ఛాంపియన్షిప్-2023 పోటీలను వరంగల్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. వెంకటాపురం (కె) మండలం చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు మూడు గోల్డ్ మెడల్స్, మూడు సిల్వర్ మెడల్స్, మూడు బ్రాంచ్ మెడల్స్ వచ్చాయి. గెలుపొందిన హేమశ్రీ, రినా, అవంతి, నవ్యతో పాటు మరో 10మంది పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల విభాగంలో నాలి దయాకర్ సిల్వర్ మెడల్, వాసం సాగర్ బ్రాంచ్ మెడల్ సాధించారు. వారిని అభినందించి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. తైక్వాండో శిక్షణ ఇస్తున్న సూర్య తైక్వాండో అసోసియేషన్ నిర్వాహకు డు పాయం సురేష్‌ను అభినందించారు. పాయం నిశాంత్, మైపతి సంతోష్, శ్రీనివాస్, బాలాజీ, హన్మంతు, హన్మంతు, నాలి స్వామి పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్‌లో అంతర్ జిల్లాస్థాయికి
'ఎంజీఎం' విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-గణపురం



మండల పరిధి చెల్పూర్ గ్రామం లోని ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్‌లో అంతర్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో భాగంగా అండర్ 14, అండర్ 17 ఖో ఖో,కబడ్డీ విభాగాల్లో అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి అంతర్ జిల్లాస్థాయి పోటీలకు 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. మండలంలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మంగళవారం తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే దేశ ప్రగతి పురోభివృద్ధిలో ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఈరల్ల మోహన్‌ను సన్మానించారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్‌కు
మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చదు వుతున్న కల్లూరి రాజ్‌కుమార్ అండర్ -14 బాల్ బ్యాడ్మింటన్‌లో ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి టోర్నీకి ఎంపికయ్యారు. ఈనెల 30 న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి టోర్న మెంటులో రాజ్‌కుమార్ పాల్గొననున్నారు. రాజ్‌కుమార్‌ను ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్‌గౌడ్, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుమన్, సీనియర్ క్రీడాకారులు సుఖేందర్, సతీష్, అంజాత్ , సదయ్య, తిరుపతి, శంకర్, సతీష్, వెంకన్న, కుమార్, తదితరులతో కలిసి ఉమ్మడి బాల్ బాడ్మింటన్ జిల్లా ఉపాధ్యక్షులు సాంబయ్య మంగళవారం అభినందించారు.

రాష్ట్రస్థాయికి నైన్‌పాక విద్యార్థులు

నవతెలంగాణ-చిట్యాల



బాల్ బ్యాడ్మింటన్ క్రీడారంగంలో రాష్ట్రస్థాయికి మండలంలోని నైన్‌పాక గ్రామ పాఠశాల విద్యార్థులు మామిడి శివమణి, జంగ అభిలాష్ ఎంపికయ్యారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి అండర్-16 బాలబాలికల పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు నైన్‌పాక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ తెలిపారు. మంగళవారం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ లింగయ్యను, క్రీడాకారులను అభినందించారు. ఈనెల 30న నిజామాబాద్ ఆర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సదరు క్రీడాకారులను జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ తొట్ల లక్ష్మీ ఐలయ్య, ఎస్ఎంసీ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, హెడ్మాస్టర్ శ్యాంసుందర్, ఉపాధ్యాయులు సుధాకర్, స్వాతి, సాంబయ్య, రమేష్, శ్రీధర్, లావణ్య, రాజశేఖర్, సతీష్, శ్రీధర్, ఓదెలు, సీఆర్పీ తిరుపతి, నరేష్ అభినందించారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సుబ్బయ్య నాయుడు



నవతెలంగాణ-మంగపేట

డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి సుబ్బయ్య నాయుడు అన్నారు. మంగళవారం ఆయన కమాలాపురంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు రోగాల పట్ల అవగాహన లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. దోమలు టబొద్ది చెందకుండా పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. జ్వరం బారిన పడినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకులకే ప్రభుత్వ పథకాలా ? : సీపీఐ



నవతెలంగాణ-మల్హర్‌రావు

పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గృహలక్ష్మీ, దళితబంధు, బీసీబంధు, ఎస్టీబంధు తదితర సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ నాయకులకేనా.. పేదలకు ఇవ్వరా అని సీపీఐ మండల కార్యదర్శి పన్నాల కుమారస్వామి ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికను అధికారులు చేయడం లేదని, బీఆర్ఎస్ నాయకులే లంచాలు తీసుకొని బీఆర్ఎస్ కార్యకర్తలకే చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి, అధికారులకు చిత్తశుద్ధి ఉంటే పథకాల్లో అనర్హులను గుర్తించి వెంటనే తొలగించి, అర్హులైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



వ్యకాస రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయండి : బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-డెస్క్

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు, ఈ నెల 28.29 వాజేడు మండలంలో పూసురు రిషార్ట్స్‌లో నిర్వహిస్తున్నారని, వ్యకాస అఖిల భారత కార్యదర్శి బి వెంకట్, వ్యకాస అఖిల భారత సహాయ కార్యదర్శి ఎంపీ శివదశన్ హాజంవుతున్నారని, సదస్సును జయప్రదం చేయలని వ్యకాస జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. వాజేడు మండలంలో వ్యవసాయ కార్మిక కూలీలతో సమావేశమై ఆయన మాట్లాడారు. మండపాక కేంద్రంగా సదస్సు జరుగుతుందని 2000 మంది పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మికులు ఉపాధి,కూలీ, భూ సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. రానున్న కాలం లో వ్యవసాయ కార్మికుల సమస్యలపై భూమి సమస్యపై మరిన్ని పోరాటాలు చేసేందుకు ఈ సమావేశాలు కేంద్రం అవ్వాలని అన్నారు. పేదలకు ఇల్లు ఇంటి స్థలాలు ఇచ్చి, గృహలక్ష్మి మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు, నాయకులు చిట్టిబాబు, కొప్పుల రఘుపతిరావు గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల కష్ణబాబు, జజ్జరీ దామోదర్, బచ్చల సౌమ్య, బత్తుల సంతోష్, పూనెం కష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన గీతా కార్మికులకు సభ్యత్వ గుర్తింపు కార్డు తప్పనిసరి : ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ- తాడ్వాయి

అర్హులైన ప్రతి గీతా కార్మికుడికి ఎక్సైజ్ శాఖ ద్వారా పొందిన సభ్యత్వ గుర్తింపు కార్డు తప్పనిసరి ఉండాలని ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం కాటాపూర్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాడిచెట్టు ఎక్కుతన్న గీత కార్మికుల కు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో "తాటి టాకింగ్ టెస్ట్" నిర్వహించారు. కాటాపూర్ కల్లుగీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎక్కుతున్న 30 గీత కార్మికులకు అందరికీ, అర్హత గల వారందరికీ తాటి టాకింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్, ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ గుర్తింపు కార్డు ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృద్ధాప్య పింఛన్ వస్తుందన్నారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గాయపడిన, మృతి చెందిన సభ్యత్వాలు ఉంటేనే సంక్షేమ పథకాలు అన్నారు. గీత వృత్తి ప్రమాదకరమైందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కటాపూర్ సొసైటీ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పాలకుర్తి రవీందర్, సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య గౌడ్, పాలకుర్తి వెంకట రామ నరసయ్య, బెల్లంకొండ రాజు, రంగు సత్యనారాయణ, గండు సదయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనంకు అన్ని ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహదేవపూర్

వినాయకుల నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు ప్రణాళికాబద్ధంగా చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక ఉత్సవాలు, నిమజ్జనం సదర్భంగా అవసరమైన పారిశుధ్య పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఎ ంపీపీ రాణి బాయ్, సర్పంచ్ వసంత మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ రేవల్లి మమత నాగరాజు, దేవస్థానం ఈవో మహేష్, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గణేష్ మండపానికి సీఎన్నార్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామపరిధి గొర్రెపల్లిలోని గణపతి మండపానికి కాటారం పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి మంగళవారం గణేష్ మండపాన్ని సందర్శించారు. అనంతరం ఉత్సవ కమిటి సభ్యులకు రూ. 2వేలు విరాళం అందించి చేయుతనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ విజయ గణపతి దేవాలయం వద్ద ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములతో హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ మహేష్ సర్పంచ్ వెన్నపు రెడ్డి వసంత, ఎంపీటీసీ రెవెల్లి మమత, ధర్మకర్తలు ఆడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, శ్యాంసుందర్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణపతి విగ్రహం వద్ద మహా అన్నదానం

నవతెలంగాణ-చిట్యాల

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని గంగాధర రాజు స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్నదానం చేశారు. మండల ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద అన్నదానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో ఆంజనేయ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మంగళవారం డాక్టర్ రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజక్క, సమ్మయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొదటగా బావుసింగ్ పల్లి గ్రామంలో రూ.160 లక్షలతో బీటీ రోడ్డు, వరికోల్ పల్లి గ్రామంలో రూ.10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, వెంచరామి గ్రామంలో రూ.256లక్షలతో అందుకుతండా ఆర్‌అండ్‌బీ నుంచి వెంచరామి వరకు బీటీ రోడ్డు పనులకు, అందుకుతండా గ్రామంలో రూ.20లక్షలతో నూతన ఉప వైద్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.200 లక్షలతో గిద్దెముత్తారం ఆర్‌అండ్‌బీ నుంచి కాల్వపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కాల్వపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గండ్ర



మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి పర్చినట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు అనేక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక అనేక గ్రామ పంచాయతీలు మండలాలు జిల్లాలు



నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. పట్టణాల ధీటుగా గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ పరిధికి చిట్ట చివరి గ్రామంగా ఉన్న కాల్వపల్లికి రూ.256 లక్షలతో బీటీ రోడ్డు వేయడం వల్ల స్థానిక ప్రజలకు రవాణ సదుపాయాలు మెరుగుపడతాయని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి, ఇప్పుడు జరుగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను బేరీజు వేసుకోవాలని కోరారు. పనిచేసే ప్రభుత్వాలకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కూర మహిపల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మడికొండ రవీందర్ రావు, మండల అధ్యక్షుడు అరపెల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గులవాగు కాల్వల మరమ్మతులు చేపట్టండి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా ప్రాజెక్టుయిన బొగ్గులవాగు ప్రాజెక్టు డి1,డి2 కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇటీవల స్థానిక ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు,సర్పంచ్ జనగామ స్వరూప బాపు బొగ్గులవాగు కాల్వలు అస్తవ్యస్తంగా ఉండటంతో పొలాలకు నీరు సరిగా పోకుండా వృథాగా పోతుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ మంగళవారం బొగ్గులవాగు ప్రాజెక్టు కాల్వలను ఎంపీపీతో కలిసి పరిశీలించారు. కాల్వల్లో



పేరుకుపోయిన చెత్తాచెదారం, కూలిన మట్టి తొలగించాలని, ఇందుకు నిధులు త్వరలోనే మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వగా ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంగిడిపల్లిలోని మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అవరోధించాలన్నారు. అనంతరం తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.సిజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రోజువారీ ఓపీ, ల్యాబ్, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, జెడ్పీటీసీ ఐత కోమల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ఇరిగేషన్ అధికారులు, మండల వైద్యాధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు పాదయాత్ర

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గ ప్రజా సమస్యలను, కష్టాలను తెలుసుకొని తక్షణమే పరిస్కారం చేయడానికే ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించినట్లు మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల నుంచి పెద్దతూండ్ల మీదుగా కొయ్యూర్ వరకు ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వారసత్వ రాజకీయాలు లేకుండా ఓ పేద బిడ్డ రాజకీయంగా ఎదిగితే ఓర్వే లేక పోతున్నారని, 15ఏండ్లుగా మంథని నియోజక వర్గంలోని పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటే కొందరు నిందారోపణలు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా తనపై కుట్రలు, కుతంత్రా లకు తెరలేపుతున్నారని అన్నారు. కుల సంఘాలు, మీడియా సంస్థలు పని గట్టుకుని తనను బదనాం చేస్తున్నాయన్నారు. 2014లో ఈ ప్రాంత ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేను చేస్తే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. మానేరుపై బ్రిడ్జి, పెద్దతూండ్ల, షాత్రాజ్ పల్లి బ్రిడ్జిలు, సీసీ రోడ్లు,కిషన్ రావు పల్లి నుంచి భూపాలపల్లి వరకు రోడ్డు కోసం అటవీశాఖ నుంచి అనుమతులు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించినట్టు చెప్పారు. ప్రస్తుతం కొన్ని గృహలక్ష్మీ ఇండ్లు మాత్రమే వచ్చాయని ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు వచ్చేలా చేస్తానన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు కాగితాలను పంచుతున్నారని, వారి హయాంలో అభివృద్ధి పనులు ఎందుకు చేయ



లేదని ప్రశ్నించారు. ఓట్లు వస్తేనే కాంగ్రెసోళ్లకు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మంథని ప్రాంతంలోని ప్రతిపేద బిడ్డకు రూపాయి ఖర్చు లేకుండా ఉన్నత చదువుల బాధ్యత తనదేనని ప్రకటించారు. 2014లో మంథని నియోజకవర్గానికి వెలుగులు వచ్చినట్లే వచ్చి మళ్లీ పోయాయని, ఈసారి ప్రజల ఆశీర్వాదంతో మంథని ప్రాంతానికి వెలుగులు రావాలని, శాశ్వతంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేసే నాయకుడు పుట్ట మధన్నారు. ప్రజా క్షేత్రంలో నిరంతరం ఉంటే మన బిడ్డల భవిష్యత్ కోసం ఆలోచన చేసే నాయకుడిని కాపాడుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పాదయాత్ర

తెలంగాణ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర చేపట్టినట్లు మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. పాదయాత్రలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల



వేసి ఘనంగా నివాళులర్పించారు. నిజాం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


మహాదేవపూర్ : మంథని నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టిన విషయం విధితమే మంగళవారం ఆయనకు మద్దతుగా భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు, సర్పంచ్ శ్రీపతి బాపు పెండ్యాల మనోహర్ తడకల రమేష్ తదితర కార్యకర్తలు పుట్ట మధు ప్రజా యాత్రలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ అన్నారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మంగళవారం 7వ రోజు బతుకమ్మ ఆడి కార్మికులు నిరసన తెలిపారు. సమ్మెకు కొరిమి సుగుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో వంటలు చేసి వండి పెడుతున్న కార్మికులకు బిల్లులు



చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. అప్పులు తెచ్చి వంటలు బండి పెట్టిన వర్కర్స్ అప్పుల పాలై దుర్భర జీవితం గడుపుతున్నారని వివరించారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ విడుదల చేస్తున్నారే తప్ప కార్మికుల అకౌంట్లో డబ్బులు వేయడం లేదని మండిపడ్డారు. గతంలో కూడా బడ్జెట్ రిలీజ్ అయిందని చెప్పి ఇప్పటివరకు వారి అకౌంట్లో డబ్బులు వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించిన విధంగానే కార్మికులకు వేతనాలు చెల్లించాలని అన్నారు. వంట గ్యాస్, కోడిగుడ్లు సరుకులను, ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. వంటలు వండి పెడుతున్న కార్మికులకు ప్రభుత్వం ప్రమాదం జరిగిన కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని అన్నారు. పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధికార ప్రతినిధి మెరుగు రమేష్, వంట కార్మికులు వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ రాజేశ్వరి, భవాని, భాగ్య, రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లోకి వలసల పర్వం

నవతెలంగాణ-మహాముత్తారం

బీఆర్ఎస్ లోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంగళవారం మహము త్తారం మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. యమన్‌పల్లి,జీలపల్లి, ధౌత్‌పల్లి,పెగడపల్లి గ్రామాలకు చెందిన యువజన నాయకులు మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్,



భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గ అభివద్ధి, ఈ ప్రాం తంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు, రైతుబంధు అధ్యక్షులు మార్క రాము గౌడ్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అక్టోబర్ 1న ముదిరాజ్ సింహ గర్జన సభ

ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్

నవతెలంగాణ-గణపురం

అక్టోబర్ 1న జరిగే ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక హాల్లో ముదిరాజుల మహా గర్జన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ముదిరాజులు విద్యా వైద్య తదితర రంగాల్లో వెనుకబడ్డారన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు మెపా ప్రధాన కార్యదర్శి కొటాం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లం స్వామి, కోశాధికారి జోరు ఈశ్వర్ ఘనపూర్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ఘనపూర్ మత్స్య శాఖ సోసైటీ చైర్మన్ మునిగాలా రమేష్. ధర్మారావుపేట గ్రామ ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి .బుద్దారం గ్రామ ఉపసర్పంచ్ మల్లవేణి రవి .బుద్దారం కుల పెద్దమనిషి మాల రవి. తదితరులు పాల్గొన్నారు



తాడిచర్ల పీజీహెచ్‌ఎంకు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల పదోన్నతుల్లో భాగంగా పీజీ గెజిటెడ్ హెచ్‌ఎం బాధ్యతలు చేపట్టిన మల్కా భాస్కరరావును మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

పీజీహెచ్‌ఎంలకు పీఆర్టీయూ స్వాగతం

నవతెలంగాణ-గణపురం



నూతనంగా పీజీహెచ్‌ఎం ప్రమోషన్ పొంది గణపురం మండలం లోని చెల్పూర్, మైలారం,ఘన్పూర్, బుద్దారం, కొండాపూర్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలకు విచ్చేసిన ప్రధానోపాధ్యాయులకు పీఆర్‌టీయూ ఘనపూర్ మండల శాఖ, అధ్యక్షులు రఘునాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి యుగంధర్, కార్యవర్గం పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.చెల్పూర్ కాంప్లెక్స్‌కు వచ్చిన అశోక్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయులకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఎన్నో సంవత్సరా లుగా ఖాళీగా ఉన్న పాఠశాలకు పీజీహెచ్‌ఎం లు రావడం సంతో షకరమన్నారు. అనంతరం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అశోక్ మాట్లాడుతూ కాంప్లెక్స్ లోని అన్ని పాఠశాలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంలో తోడ్పడుతానని తెలిపారు. మైలారం పాఠశాలలో అప్రోజ్ గణపురం పాఠశాలలో సతీష్ ఈ మండలంకు రావడం సంతోషకరమన్నారు. బాపు, రాజేందర్, నరేందర్, మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, స్వాతి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లు, భూములకు పరిహారం అందేలా చూడాలి

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల కాపురంలోని బ్లాక్-1 ఓసీపీకి 500 మీటర్ల డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లకు, భూములకు పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని వార్డు సభ్యుడు బండి స్వామితోపాటు పలువురు భూ నిర్వాసితులు మంగళవారం తాడిచెర్లలో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర వచ్చిన మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడారు. పది నెలల క్రితం పిలినరి నోటిఫికేషన్ వేసి, పిఎన్ నోటిఫికేషన్ వేయకుండా రెవెన్యూ, జెన్కో అధికారులు కాలయాపన చేస్తున్నారని చెప్పారు. అధికా రులు అలసత్వం వహించడంతో నిత్యం ఓసీపీలో వేస్తున్న బాంబుల దెబ్బలతో ఇండ్లలోకి ధుమ్ము, ధూళి చేరడమే కాక, ఇంటి గోడలు,ఇండ్లు కూలుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టికి నిర్వాసితుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

7
నవతెలంగాణ
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
బుధవారం సెప్టెంబర్ 27, 2023 www.navatelangana.com

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-మహదేవపూర్

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు బెల్లం పల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ నిజమైన అర్హులకు దళిత బంధు వర్తింప చేయాలని, లేదంటే రాజకీయ నాయకులు తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దల్ జిల్లా నాయకులు బుర్రి శివరాజ్, మాల మహానాడు నాయకులు మెర్గు పెద్ద సమ్మయ్య, నేతకాని సంఘం నాయకులు జనగాం సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య, ఎంపీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ తదితరులు పాల్గొన్నారు

వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం సాయంత్రం ఎస్సై భవాని సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయన వెంట సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

జిల్లా ఆస్పత్రిలో ఇన్ ఫెర్టిలిటీ క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ - డెస్క్



జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఇన్ ఫెర్టిలిటీ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం జిల్లా ఆస్పత్రిలో ఓయాసి స్ హాస్పిటల్ ఇన్ఫినిటీ వరంగల్ వారి సహకారంతో ఇన్ ఫెర్టిలిటీ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్‌ను నిర్వహిస్తున్న క్రమంలో ఆరోగ్య మహిళా క్లినిక్ వచ్చిన మహిళల్లో 4280 మంది ఔట్ పేషంట్లలో 30 మంది పైగా మహిళలకు సంతానలేమి స్త్రీలను కనుగొనడం జరిగిందని అన్నారు. నెలలో చివరివారం మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రత్యేకంగా సుదూర ప్రాంతాల్లో ఉన్నవారికి ఇబ్బంది కలుగుతుందని తెలిసి ములుగు జిల్లా ఆస్పత్రిలోఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మహిళలు బిడియ పడకుండా తమకున్న సమస్యలు నేరుగా ఇన్ఫినిటీ ప్రత్యేక వైద్య నిపుణులకు చెప్పుకొని తగిన సేవలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఓయాసిస్ హాస్పిటల్ డాక్టర్ కావ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చొరవతో సేవ చేసేందుకు ముందుకు వచ్చామన్నారు.సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం ఈనెల 28న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రారంభించ నున్న జిల్లా ఆస్పత్రిలో స్పెషల్ నియోనటల్ కేర్ యూనిట్ ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ జగదీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ప్రతినిధులకు లేని పారితోషాకాల పద్ధతి ఆశా వర్కర్లకు ఎందుకు

ఆశా యూనియన్(సిఐటీయూ)

జిల్లా ఉపాధ్యక్షులు గుండె బోయిన రవి గౌడ్

నవతెలంగాణ - డెస్క్

క్షేత్రస్థాయిలో గ్రామాల్లో నిరంతరం అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తున్న ఆశాలకు తక్షణమే పనిని పట్టి పారితోషకాల పద్ధతి ని రద్దు చేస్తూ తక్షణమే కనీస వేతనం అమలు చేయాలని ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్య క్షులు గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. వెంకటాపూర్ మండలంలో జరుగుతున్న ఆశాల రెండవ రోజు సమ్మెకు మద్దతుగా హాజరై మాట్లాడుతూ సమయం సందర్భం లేకుండా నిరంతరం ఆరోగ్య తెలంగాణ కోసం పనిచేస్తున్న ఆశా లకు హెల్త్ కార్డులు ఇవ్వా లని అన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశా లకు 30 మార్కులు కల్పించాలని 32 రకాల రిజిస్టర్‌లను ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఆశాలకు కల్పించాలన్నారు. కనీస వేతనం ఇతర సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సంధ్య, రాణి, సౌజన్య, అన్నపూర్ణ,సరిత, సుమలత, వసంత, సునీత,మాదవి, రజిత, ఇంద్ర, స్వాతి, కవిత, సుకన్య అనిత తదితరులు 30 మంది ఆశా లు పాల్గొన్నారు .



కొత్త రుణాలు పొందాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ శ్రీధర్

కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్

నవతెలంగాణ- తాడ్వాయి

రుణమాఫీ అయిన రైతులు రుణాలు రీ షెడ్యూల్ చేసుకొని కొత్త పంట రుణాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ ఎన్ శ్రీధర్, తాడ్వాయి కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని రైతు వేదిక కార్యాలయంలో వివిధ గ్రామాల రైతులు, కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్‌తో స్థానిక వ్యవసాయశాఖ అధికారి పోరిక జై సింగ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట రుణమాఫీ అయిన రైతులు తమ బ్యాంకు పాస్‌బుక్ తీసుకొని బ్యాంకును సంప్రదించి బ్యాంకు రుణమాఫీ పోను, మిగతా రుణంకు సంబంధించిన డబ్బును ఖాతాలో జమ చేసుకొని, తిరిగి పంట రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవాలని సూచించారు. బకాయిలు సకాలంలో చెల్లించి, తిరిగి పంట రుణాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్, ఏఈఓ జీజే రవికుమార్, కామారం, కొండపర్తి, నరసింగపురం, తాడ్వాయి, పంబాపురం, గంగారం, బంజర ఎల్లాపూర్, నాంపల్లి బంజర గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా గడ్డపై బీఆర్ఎస్ జెండా

ఎగరవేయడం ఖాయం

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులులక్ష్మణ్ బాబు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయమని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కమిటీ హాల్ నందు బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు సూరపునేని సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు హాజరై మాట్లాడారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి 35000 వేల మెజార్టీతో గెలవనున్నారని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసి బడే నాగ జ్యోతి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు. గోవిందరావుపేట మండల ఇన్‌చార్జి ఎస్ సామారావు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామాల్లో ఉన్న పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ మంచి నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా రూపకల్పన చేస్తున్నామని అన్నారు. జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను గ్రామగ్రామాన మరింత పటిష్టం చేయాలని అన్నారు. మండలం అధ్యక్షులు సూరపునేని సాయికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడో సారి రాష్ట్రాన్ని పాలించడం తథ్యమని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని కొనియాడారు. రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలో బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ములుగు జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, ఆత్మ చైర్మన్ రమణయ్య, ,మండల రైతు కోఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లక్కవత నరసింహ నాయక్, ఎంపీటీసీ స్వరూప,లౌడియ రామచందర్, టి ప్రసాద్, డాక్టర్ హేమాద్రి, పీఏసీఎస్ సూది రెడ్డి లక్ష్మణ్ రెడ్డి, సర్పంచులు ఈసం సమ్మయ్య ఇక అంజి బాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోవిందరావుపేట మోహన్‌రాథోడ్, సింగం శ్రీలత, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చందులాల్, వట్టం నాగరాజు, బత్తుల రాణి, ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు అజ్మీర సురేష్, మండలం ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ - డెస్క్

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని, పారితోషికాల పద్ధతి రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర కమిటీ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మె రెండో రోజుకి చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ "దేశంలోని మిగతా రాష్ట్రాల మాదిరిగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని అన్నారు. కేరళ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న వేతనాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి కూడా తెలంగాణ రాష్ట్రం లో ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న టీబి డబ్బులు, లెప్రసీ సర్వే డబ్బులు దోమతెరలు పంపిణీ చేసిన డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదనపు పనులకు అదనపు పారితోషికాలు చెల్లించాలని అన్నారు. 32 రకాల రిజిస్టర్ లను ప్రభుత్వ ప్రింట్ చేసి ఇవ్వాలని అన్నారు. ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్ వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు చుంచు మంజుల, రమాదేవి,కవిత, శిరీష, రజిత,వజ్ర, పూలమ్మ, సుధ, శ్రావణి,ధనలక్ష్మిసమ్మక్క 60 మంది తదితరులు పాల్గొన్నారు.



ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

18 సంవత్సరాలు నిండిన అర్హులందరు ఓటర్ నమోదు చేసుకోవాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గ్రామ కమిటీ అధ్యక్షులు అకినపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని తెలిపారు. 1-01-2023 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని అన్నారు. అనంతరం గ్రామాల్లో సర్పంచులు సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చుసి ఓటర్ లిస్టుపై చర్చించారు. యువతను ప్రజలను చైతన్యపరిచి ఓటర్ నమోదు చేసుకునే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపునేని సాయికుమార్, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పృథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, చుక్క గట్టయ్య, మండల ఉపాధ్యక్షులు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, చల్వాయి రైతు కోఆర్డినేటర్ బొల్లం ప్రసాద్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ

ములుగు జిల్లా ఎస్పి గౌస్ ఆలం

నవతెలంగాణ - డెస్క్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి జిల్లా ఎస్పి గౌస్ ఆలం పూలమాల వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. తన మాటల్ని తూటాలుగా మలుచుకొని అక్రమార్కుల గుండెల్లో బడబాగ్ని రగిలించి బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని స్ఫూర్తిని అందించిన వీరనారి అని కొనియాడారు. ఆత్మస్థైర్యంతో నిలబడితే ఎంతటి విజయన్నైనా సాధించవచ్చునని నిరూపించిన ఘనత చాకలి ఐలమ్మదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్ బిడి ఎస్పి సుభాష్ బాబు, ఆర్ఐ అడ్మిన్ సతీష్ , ఆర్ఐ హెూమ్ గార్డ్స్ వెంకటనారాయణ, ఎస్ఐ డిసిఆర్ బి కమలాకర్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అర్మడ్ రిజర్వుడ్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.



సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజుకు సత్కారం

నవతెలంగాణ - ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఇన్‌చార్జిగా ఎన్నికైన సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజును పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బలుగూరి జనార్ధన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెట్టం రాజు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జాతీయ మానవ హక్కుల కమిటీలో పనిచేయుటకు తాను సిద్ధమని అన్నారు. ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. సామాజిక ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-డెస్క్



ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టేకుమట్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆశాలు చేస్తున్న నిరాహార దీక్ష మంగళవారం 2వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల యూనియన్ లీడర్లు తిరుమల, స్వప్న, శారద మాట్లాడుతూ ఆశాల జీతాలు 18 వేలకు పెంచాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనాలతో కుటుంబాల గడవక ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలన్నారు. 6 నెలల పిఆర్సి బకాయిలు వెంటనే మంజూరు చేయాలని, అర్హత కలిగిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ లు ఇచ్చి పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సునీత, శ్రావణి, కృష్ణవేణి, రమ, శాంత, కోమల, రజిత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్

నవతెలంగాణ-డెస్క్

నేడు జరిగే వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, అల్లర్లు జరగకుండా జరుపుకోవాలని టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వినాయక మండపల కమిటీ సభ్యులతో ఎస్సై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకువెళ్లే వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. వాహన డ్రైవర్లకు తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయబడుతుందన్నారు. డీజే లకు ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా డీజేలు పెట్టినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మత ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతంగా ఆయా గ్రామాలలోని వాగులు, చెరువులలో నిమజ్జన కార్యక్రమాలు జరుపుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐలయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వినాయక మండపల కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ అధికారుల దాడులు

బెల్లం పానకం ధ్వంసం, పలువురుపై కేసు

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని రంగాపూర్ గ్రామంలో మంగళవారం పోలీస్, ఎక్సైజ్ శాఖ తాడ్వాయి స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, ములుగు ఎక్సైజ్ సుదీర్ కుమార్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 1000 లీటర్ల బెల్లం పానకం,కొంత గుడుంబా ధ్వంసం చేశారు. గుడుంబా కాస్తున్న చెట్టుపల్లి శంకర్, సత్యం, మరో కొందరు పైన కూడా కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సివిల్, సిఆర్పిఎఫ్, ములుగు ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అంగన్‌వాడీల వినూత్న నిరసన

నవతెలంగాణ - డెస్క్



అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని,రిటైర్మెంట్ బెన్ఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు,ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగులో అంగన్వాడీ లు నిరవధిక సమ్మె చేపట్టిన విషయం విధితమే. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు పద్మరాణి, మోక్ష రాణి మాట్లాడుతూ.. అంగన్వాడీ హక్కులను కాలరాసే విధంగా, ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, రేణుక,భాగ్య లక్ష్మి, విజయ, అనసూర్య కల్పన, రాధిక, సన, మానస బాణమ్మ స్వరూప, అలివేలు,సుజాత, 50 మంది తదితరులు పాల్గొన్నారు.



జోనల్‌స్థాయి క్రీడల్లో సత్తా చాటిన జ్యోతిరావు పూలే విద్యార్థులు

నవతెలంగాణ-డెస్క్

ఘనపూర్ మండలంలోని జడ్పిఎస్ఎస్ లో మంగళవారం జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలలో రేగొండ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన 26మంది విద్యార్థులు,బాలురు సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శిలారమని తెలిపారు.17 సంవత్సరాల విభాగంలో ఖోఖో క్రీడల్లో సాయి చరణ్, రామ్ రక్షిత్, అనిరుధ్,వినయ్,రామ్ చరణ్,రాజ్ కుమార్, కబడ్డీ క్రీడల్లో సాయి తేజ, రాజ్‌కుమార్ చరణ్‌తేజ, వాలీ బాల్ క్రీడల్లో అరవింద్, ఈశ్వర్,రాకేష్,చరణ్, గుణ శేఖర్ లు 14 సంవత్సరాల విభాగంలో ఖోఖో క్రీడల్లో శ్రావణ్,గణేష్,సచిన్,ఆహ్విత్ లు కబడ్డీ క్రీడల్లో జశ్వంత్, అరవింద్, రామ్ చరణ్, మని తేజ, రితిన్, వాలీ బాల్ క్రీడల్లో రామ కృష్ణ,సాయి కుమార్, శివ ప్రసాద్ జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ శీలారమణి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ జ్యోతి,పాల్,సతీష్ పీఈటీ మండల ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని యోగా గురువు విజయప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో యోగా గురువు విజయప్రతాప్ యోగా శిక్షణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హాసనాలు వేసి ప్రతి హాసనం యొక్క పనితీరును గూర్చి వివరించారు. యోగాసనాలు ఎలా వేయాలి, వాటి ప్రయోజనాలు, ఎలాంటి హాసనాలు వేయాలి, ఏయే హాసనాలు గురువుల సమక్షంలో వేయాలో, సులభ పద్ధతిలో ఎలా హసనాలు వేయాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం యోగా గురువు విజయప్రతాప్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయటం వలన మన భారతదేశం ఆదర్శభారత్ ఆరోగ్య భారత్ ఆనంద భారత్‌గా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెన్నీస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.నరసింహం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకల తిరుమలేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు గంజి బద్రి నారాయణరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, వెల్గటి కల్పన, ఎల్కరాజ సదానందం, ఉపాధ్యాయులు బయ్య సదానందం, విజయరాణి, ప్రియాంక, రిచర్డ్స్, వెంకటరమణ, అష్షద్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-శాయంపేట



స్వచ్ఛతా హిసేవ కార్యక్రమంలో భాగంగా శాయంపేట మండల కేంద్రంలో నిఒకటవ అంగన్‌వాడీ కేంద్రం వద్ద మంగళవారం స్వచ్ఛభారత్ శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉప సర్పంచ్ సుమన్, కార్యదర్శి రత్నాకర్, ఎంపీటీసీ జమున, సిడిపిఓ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్స్ సునీతరెడ్డి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ బిక్షపతి , అంగన్‌వాడీ టీచర్స్ జ్యోత్స్న, రత్నమాల, శ్వేత, కవిత, జి పి సిబ్బంది పాల్గొని అంగన్‌వాడీ కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు.పోషణామాసం ప్రాముఖ్యత తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. పౌష్టికాహారం, ఆకుకూరలు, చిరుధాన్యాలు గురించి వివరించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

నవతెలంగాణ-మట్టెవాడ



తల్లి పిల్లల ఆరోగ్యమే కుటుంబాలకు ఆనందంతో పాటు ఆర్థికంగా లాభాన్ని చేకూరుస్తుందని 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ అన్నారు.ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 41 డివిజన్లో పోషణ మాసోత్స వాల లో భాగంగా చిన్నవాడ, ఉర్సు హరిజనవాడ-2 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పోషాల పద్మ సిడిపిఓ విశ్వజ హాజరై మాట్లాడారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్లు మమత , సుజాత, శాంత, సుహాసిని, స్వర్ణ, ప్రమీల, సునీత ,స్వరూప, ఆశాలు సౌందర్య, కావ్యా, లతలు పాల్గొన్నారు.

కష్టకాలంలో ఉపయోగపడేదే యు బ్లడ్ ఆప్

నవతెలంగాణ-మట్టెవాడ



యూ బ్లడ్ అప్ అనేది కష్ట కాలంలో ప్రాణాపాయ స్థితిలో రోగి కి రక్తదాన దాతలకి మధ్య వారధిగా పని చేస్తుందని, కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి అన్నారు. మంగళవారం కివి పబ్లిక్ స్కూల్ కరీమాబాద్ క్యాంపస్‌లో వైస్‌ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ సహకారంతో యూబ్లడ్ ఆప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో యూ బ్లడ్ అప్ అనేది ప్రముఖ పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యూ బ్లడ్ అప్ ఫౌండర్ డాక్టర్ జగదీశ్ బాబు యలమంచిలి కివి పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తరఫున ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, యు బ్లడ్ ఆప్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌతమి విద్యా నికేతన్‌లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ గౌతమి విద్యానికేతన్ హైస్కూల్లో మంగళవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీ గణపతి హెూమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ విశాలాక్షి దంపతులు, ప్రిన్సిపల్ కల్పన , దొడ్డ వెంకటేశ్వర్లు, హైమావతి దంపతులు హెూమంలో పాల్గొన్నారు. వేద పండితులు హరిశంకర శర్మ, అర్చకులు బివియస్ శాస్త్రి, జ్యోతిష వేద పండితులు శ్రవన్ శాస్త్రి ల వేద మంత్రోచ్చారణల నడుమపూజ హెూమాది క్రతువు సాగింది. కార్యక్రమంలో మహిళా సంఘం ప్రతినిధులు గిరగాని హేమలత,గన్ను పద్మలత, తాటిపల్లి సురేఖ, గన్ను శివరంజని, దొడ్డ కవిత, గుమ్మడవల్లి స్వరూప ,భూపతి రాణి, ఉమ పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

ఎంపీటీసీపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



నవతెలంగాణ-ఆత్మకూర్

గుడెప్పాడ్ పంచాయతీ నిధుల పై తప్పుడు ఆరోపణలు చేస్తూ గ్రామ అభివద్ధికి అడ్డుపడితే సహించేది లేదని ఎంపీటీసీ సభ్యుడు బీరం రజినీకర్ రెడ్డి పై సర్పంచ్ బీరం శ్రీలత రామకష్ణారెడ్డి మండిపడ్డారు. మంగళవారం పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ గ్రామాభివద్ధికి అడ్డుపడుతున్న ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు సర్పంచి,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామంలో సిసి రోడ్లు,పల్లె ప్రకతి వనం,ఇంకుడు గుంతలు,వీధిలైట్లు, కరెంటు మోటర్లు,వంటశాల వంటి పలు అభివద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ వాటికీ ఎంబి లు చేయకుండా అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో ఎంపిటిసి చేసిన ఫిర్యాదులకు డిఎల్పిఓ, ఎంపిఓ విచారణ చేసి ఎటువంటి అవకతవకలు జరగలేదని నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఇబ్బందులు పెట్టాలనే దురుద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఎంపిటిసి పై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామ పంచాయతీ వ్యవహారాలు సజావుగా జరిగేటట్లు చూడాలని కలెక్టర్ ను కోరారు.

కొనసాగుతున్న ఆశా కార్యకర్తల సమ్మె



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఆశా కార్యకర్తలు సమ్మెలో భాగంగా చేస్తున్న నిరసన దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి మా సమస్యలు పరిష్కరించేంతవరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు పారితోషకం లేని అదనపు పనులను ఆశాలతో చేయించడం మానుకోవాలన్నారు లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు పని భారం తగ్గించి జాబు చార్ట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముల్కనూర్ వంగర పీహెచ్సీల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

దామెరలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నవతెలంగాణ-దామెర

దామెర మండల అభివద్ధి కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్ పాల్గొని ఐలమ్మ ఫోటోకి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూస్వాములను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. సాయిధ పోరాటంలో ప్రజలను చైతన్య పరచటంలో కీలక భూమిక పోషించిన వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీటీసీ గండు రామకష్ణ, గ్రామ కార్యదర్శి నరేష్, కారోబార్ బొబ్బిలి, కష్ణమూర్తి, శంకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బిల్లులను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-దామెర

మండలంలోని లాదెళ్ల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మాణం చేపట్టిన ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి చాలా కాలం అయినప్పటికీ చేసిన పనులకు బిల్లులు రాక చాలా ఇబ్బందులను పడుతున్నామని ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పిట్టల రమేష్ ముదిరాజ్ అన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న కార్మికులకు సైతం బిల్లులు రాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించాలని ఆయన కోరారు.

చాకలి ఐలమ్మ మహిళా లోకానికే స్ఫూర్తి











నవతెలంగాణ-హసన్‌పర్తి

రజాకార్ల తిరుగుబాటు ఉద్యమంలో చాకలి ఐలమ్మ స్ఫూర్తి యావత్తు మహిళా లోకానికే స్ఫూర్తి అని 66వ డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. హసన్‌పర్తి బస్టాండులో మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం అధ్యక్షతన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఎస్సై అశోక్, రజక సంఘం నాయకులు వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ రజాకార్ల నిరంకుష పాలనలో ఎంతో మంది తెలంగాణ బిడ్డలు అసువులు బాసారని అన్నారు. రజాకార్ల దోపిడీ పాలనను తిప్పికొట్టడంలో చాకలి ఐలమ్మ తెగింపు ఎందరో ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ఆమె స్ఫూర్తితోనే రజాకార్లపై తిరుగుబాటు బావుట ఎగురవేసి నేలకొరిగిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె స్ఫూర్తితోనే ఎందరో మహిళలు రజాకార్ల ఉద్యమంలో భాగస్వాములను చేసిందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయ స్ఫూర్తితో రజకులు తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, దీకొండ బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, బల్సుకూరి శ్రీనివాస్, యూత్ నాయకులు ఆరెపల్లి శ్రావణ్, మాటేటి కుమారస్వామి, నల్ల కిరణ్, హసన్ పర్తి రజక సంఘ నాయకులు గోపరాజు యాదగిరి, ఆర్ఎంపీ డాక్టర్ గోపరాజు వెంకన్న, తంగళ్ళపల్లి రాజు, గుడికందుల సుధాకర్, నరసయ్య, ఎలుకరాజు కుమారస్వామి, క్రాంతి, రజక కులపెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మట్టెవాడ : పరపీడపాలన నుంచి విముక్తి పొందడం కోసం పోరాడిన వీర నారి చాకలి ఐలమ్మ అని ఆమె స్ఫూర్తితో ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుదాం అని టిఎన్‌జిఓఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చాకలి ఐలమ్మ విగ్రహమునకు పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పర పీడన పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరు సాగుతున్న రోజులు ఓవైపు, నిజం నవాబు పాలనలో బాధలు భరించలేక నిజాం రజాకార్లను తుదముట్టించేందుకు మహెూజ్వలగా సాయిధ పోరాటం మరోవైపు, రెండుఒకే కోవకు చెందినవే, అలాంటి సమయంలో తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ రాకతోభూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చింది. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం కల్పించి సాయుధ పోరాటాన్ని చరిత్రలో చిరస్థాయిగా నిలిపిన వీరవనిత ఐలమ్మ అని వ్యవసాయక విప్లవం రగిలించిన అగ్నికణం చాకలి ఐలమ్మ. స్త్రీ జాతికి ఆదర్శనీయం ఆమె జీవితం, మహిళా లోకానికి మార్గదర్శకం ఆమె పోరాట స్ఫూర్తని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్,జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, జిల్లా నాయకులు తోట చందర్ రావు,నాగేశ్వరరావు,శ్రీనివాస్, శేంకేశి రాజేష్, నల్లతిగల కోటేశ్వర ,మల్లేశం, సంఘ నాయకులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో రజక కమిటీ హాల్ నందు తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధురాలు వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎంపీటీసీ అప్పం చేరాలు, రజక సంఘం గ్రామ అధ్యక్షులు దురిశెట్టి రాజయ్య, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, కోశాధికారి పోచనపెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పుల సాయిలు, గౌరవ అధ్యక్షులు వైనాల సారయ్య, రజక సంఘం నాయకులు రవి, చంద్రమౌళి, సంపత్, వీరస్వామి,సంపత్, కుమార్, వెంకటేష్, శ్రీకాంత్, మహిళలు లక్ష్మి, సారమ్మ, రాజమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా మండలంలోని చింతనెక్కొండ లో హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు. సమాజానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల గడీల పాలన వ్యతిరేకంగా పోరాడిన తీరు మరువలేనిదన్నారు.అలాగే తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి, ధైర్య సాహసాలను చిట్యాల ఐలమ్మ ప్రతీక అని తెలిపారు. సబ్బండ కులాలు, మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి యాకయ్య,నాగెల్లి వుప్పలయ్య, గటిక స్వామి స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జికొరపల్లి ఆధ్వర్యంలో హనుమకొండ ప్రేమ్ నగర్ కాలనీలోని పద్మావతి డ్రై క్లీనింగ్ సెంటర్లో ఐలమ్మజయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాలమార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దొరల గడీలను గడగడలాడించిన ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకొని ఐలమ్మ చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక విద్యార్థి సంఘం ఇంచార్జీ కోరపల్లి రాజేష్ తో పాటు పాల్గొన్న వారు పద్మావతి డ్రై క్లినిక్ యజమానులు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఐలోని అభిషేక్ భోగి రాజేష్, నంచర్ల రాజు, బిర్జిగిరి శ్రావణ్, వై. క్రాంతి, రాజు , లక్కర్స్ రమేష్,అంపూజావుల దీక్షిత్ పెద్దలు యువకులు తదితర నాయకులు ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

గౌడ సంఘానికి ప్రొసీడింగ్ కాపీ పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55 వ డివిజన్ భీమారంలో నూతనంగా 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లుతో కలిసి గౌడ కులస్తులకు అందజేశారు. కమ్యూనిటీ హాల్ సుందరీకరణ పనుల కోసం అదనంగా నిధులను మంజూరు చేస్తానని గౌడ కులస్తులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, ఎర్రగట్టు గుట్ట దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, గుంజే సాయి కుమార్, రాయికంటి సురేష్, గడ్డం భాగ్యలక్ష్మి, సంగాల సరోజన, దేశిని వీరన్న, నాతి సమ్మయ్య సంగాల శంకర్, దేశిని భరత్, ఉప్పు ప్రభాకర్, రమేష్, నరేష్, బూర రాజేందర్, అటికం శ్రీకాంత్, అటికం సుభాష్, సంతోష్, బూర రామక్రిష్ణ, బూర నరేందర్, అటికం సుభాష్, అటికం శ్రీధర్, బూర సాంబయ్య,భూర విజయకుమార్, బూర వెంకటస్వామి, చింతల శ్రీనివాస్, అటికం పెద్ద రవీందర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం ముగించుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

గణపతి నవరాత్రులు పూర్తిచేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ముగించాలని సీఐ రవిరాజు అన్నారు.మంగళవారం ఆత్మకూర్, కటాక్షపూర్ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని ప్రతి గ్రామంలోను గణేష్ మండప నిర్వాహకులు ఎలాంటి గొడవలు జరగకుండా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం పూర్తి చేయాలని అన్నారు.నిర్దేశించిన సమయంలో, నిర్దేశించిన చెరువులు,కుంటలలో మాత్రమే నిమజ్జనం చెయ్యాలని అన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని. అదేవిధంగా గ్రామ సర్పంచ్‌లు,ప్రతినిధులు లైట్లతో పాటుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేదే లేదని,సమస్యలు సష్టించే ప్రయత్నం ఎవరూ చేసినా,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించిన సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని సీఐ హెచ్చరించారు.ప్రశాంతక వాతావరణంలో వినాయక నిమజ్జనానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ రవి రాజు కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రాజేష్ రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత రజినీకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ముందు ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చే విధంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, మాజీ జడ్పీటీసీ వింజమూరి వెంకన్న, మాజీ సర్పంచ్ బూర సారంగపాణి, ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామంచ దయాకర్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, నాయకులు దూడల ప్రకాష్; రామక్రిష్ణలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అంగన్వాడీలు వినతి పత్రం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

తమ సమస్యలు పరిష్కరించేందుకు కషి చేయాలంటూ భీమదేవరపల్లి అంగన్వాడీలు ఆయాలు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు 16 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు తమ ద్వారా ప్రభుత్వానికి తెలపాలంటూ విజ్ఞప్తి చేశారు అనంతరం మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఎదుట యధావిధిగా నిరసన దీక్ష కొనసాగించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు నాయకులు శోభారాణి, జమున, శోభ, నిర్మల, రమ పాల్గొన్నారు.

బీఎల్‌వో డ్యూటీని వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-గీసుగొండ

బీఎల్వో డ్యూటీని అంగన్‌వాడీ టీచర్లకు కేటాయించడం సబబు కాదని వెంటనే రద్దు చేయాలని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు.

గణపతి నిమజ్జనంలో డీజే సౌండ్ సిస్టం నిషేధం

హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న గణపతి నిమర్జనోత్సవ వేడుకల్లో డీజే సౌండ్ సిస్టం నిషేదించినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవ వేడుకల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బుధవారం రోజున నిమర్జనంకు వెళుతున్న క్రమంలో ప్రజలందరు అంతే భక్తి శ్రద్ధలతో నిమర్జనోత్సవంలో పాల్గొనాలని తెలిపారు. మద్యం సేవించి నిమర్జనోత్సవానికి హాజరయ్యే వారిపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. డిజే సౌండ్ సిస్టం వినియోగించినటువంటి వారిపై కేసు నమోదు చేసి డిజేసౌండ్ సిస్టంసీజ్ చేసి కోర్టుకుఅప్పగించడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిమజ్జనం ఉత్సవాలలో డిజే సౌండ్ సిస్టం వాడినా, మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో సాధారణ ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. నిర్వాహకులు తమ విగ్రహాలను వీలైనంత తొందరగా నిమజ్జనం కొరకు చెరువు వద్దకు తీసుకొని వెళ్లాలన్నారు. ఇందుకు డయల్ 100, లేదా పోలీసు స్టేషన్ సెల్ నెం.87126 85124కు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు సురేష్, అశోక్, మహ్మద్ వలీ, ఏఎస్సైలు జనార్ధన్‌రెడ్డి, నందమాచారి, పోలీసు సిబ్బంది, ఆయా గ్రామాల వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : వోడితెల

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మత్స్యకారులను మరింత అభివద్ధి చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు మండల కేంద్రం భీమదేవరపల్లి ఊర చెరువులో ప్రభుత్వం అందించిన మూడు లక్షల ఉచిత చేప పిల్లలను మంగళవారం వదిలారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమదేవ రపల్లి గ్రామ చెరువులకు 54 వేల ముల్కనూరుకు ఒకలక్ష 36వేల కొత్తపల్లికి లక్ష అయిదు వేల చేప పిల్లలు మంగళవారం అందించినట్లు తెలిపారు భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా అన్ని చెరువులకు 7 లక్షల 96 వేల చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు ఎదిగిన చేపల ఉత్పత్తి ద్వారా ఒక్కొక్క మత్స్యకారునికి అదనంగా 30 వేల ఆదాయం వస్తుంది అన్నారు ప్రస్తుత సీజన్ లో వదిలిన చేప పిల్లల ద్వారా ఎనిమిది వేల టన్నుల ఉత్పత్తి వస్తుందన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో మిషన్ కాకతీయ ద్వారా 464చెరువులు కుంటలు లోతు చేయించినట్లు పేర్కొన్నారు. చేపల రవాణా కోసం మోటారు బైకులు ఆటో ట్రాలీలు అందించినట్లు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మత్స్యకారులు పాల్గొన్నారు.

గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఫ్రేండ్స్ యూత్, గౌడ సంఘం, అభ్యుదయయూత్, ఆర్యవైశ్య సంఘం,పద్మశాలి సంఘం, అల్లూరి యువజనసంఘం, గజముఖ సంఘం, రజక సంఘాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను మంగళవారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, మెరుగు వెంకన్న, బోట్ల శ్రీకాంత్, శ్రీరాముల కిరణ్, మడ్డి వంశీ, మద్దెల మణికంఠ, చిదురు శంకర్, చెనమాల అనిల్, చిదురు మధు, ఎడేల్లి ప్రదీప్, ముద్దేన రాహుల్, ఏడేల్లి ప్రశాంత్, చెనమాల శివాజీ, బాసాని ప్రసాద్, సంజీవ, సత్యనారాయణ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన ఉద్యమకారులకు ఎటువంటి న్యాయం చేయకుండా ప్రభుత్వం వారిని విస్మరించిందని ఉద్యమకారుల సంఘం పార్లమెంటు కన్వీనర్ భూక్యా నారాయణ సింగ్ అన్నారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు జరుగుతున్న ఉద్యమాన్ని అణచడానికి శాయశక్తులా అడ్డుకునే ప్రయత్నం చేసిన సమైక్య వాదులకున్న గౌరవం, ప్రాధాన్యత ప్రాణ త్యాగాల కైనా సిద్ధపడ్డ ఉద్యమకారులకు లేకుండా పోయిందని వాపోయారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని కుల, మత, వర్గ, వర్గ బేధాలకు అతీతంగా కొట్లాడి తెచ్చుకున్న స్వ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులకు ఒరిగింది ఏమి లేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం ఇకనైనా ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, జిల్లా అధ్యక్షులు లింగన్న యాదవ్ ,శోభన్ బాబు ,దేవేందర్, వెంకన్న నాయక్, అఖిలపక్షం నాయకులు కె.శ్రీనివాస్, జి.వెంకట్ రెడ్డి, జి.సత్రు, హత్తి రాం, జె.విశ్వ, ఎ.అశోక్, కృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు. దీక్షలో ఉద్యమకారులు భూక్యా నాగేశ్వరరావు, జడ సత్యనారాయణ, కె.జగదీష్, పి.వీరస్వామి, టి.శ్రీను, సునీత, శ్రీనివాస్, యాకూబ్ పాషా, రాజశేఖర్, సాంబశివరావు, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది ఇందిరమ్మ రాజ్యమే : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గంగారం



రాబోయేది రాహుల్ నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యమేనని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సీతక్క ప్రారంభించారు. అనంతరం పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన న్యూడె మోక్రసీ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన గంగారం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినందుకు తనకు సంతోషంగా ఉందన్నారు. ఇకపై పార్టీ కార్యకర్తలకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని, ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూ స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమా, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర, మండల పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కొమరయ్య, నాయకులు ప్రవీణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



గణపతి నవరాత్రి ఉత్సవాలలో కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు సమితి గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణనాథుని వద్ద అమీనాపురం మాజీ సర్పంచ్, కేసముద్రం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దామర కొండ ప్రవీణ్-పుష్ప దంపతుల ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి అన్నదానం చేశారు. అన్నదానం చేసిన పుష్ప-ప్రవీణ్ దంపతులకు ఆ విఘ్నేశ్వరుడు సకల సంపదలు ప్రసాదించాలని రైతు సమితి గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున కోరి, అమీనాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ అన్నదానం చేసినందున వారికి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దామర కొండ ప్రవీణ్ మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీనాపురం సర్పంచ్ పురం నాగమణి-రమేష్, ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, ఉపసర్పంచ్ ఆరు ద్రపు శ్రీను, వెంకట రాం నర్సయ్య, గ్రామ ముఖ్యులు రాంనర్సయ్య, ఆర్.వెం కటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో, కబడ్డీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-బయ్యారం



ఎస్.జి.ఎఫ్.వై ఆధ్వర్యంలో జోనల్ స్థాయి బాల, బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు రెడ్యాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బాలురు కబడ్డీలో ప్రథమ స్థాయి, జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. బాలికలు వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ నందు ద్వితీయ స్థానం సాధించారు. వీరిని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాల, ఏ.హెచ్.ఎస్ ఇర్సులాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-మరిపెడ

స్వచ్ఛత హీ సేవ కార్యక్ర మంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, కమీషనర్ రాజు, వైస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, కౌన్సిలర్లు కిషన్, స్రవంతి భద్రయ్య, సుజాత వెంకన్న, కౌసల్య గణేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ ఆరోగ్యంగా ఉంటుందని, ఎండకి,వానకి, చలికి తట్టుకొని మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచే వారిలో పారిశుధ్య కార్మికులు ఉన్నారని, వారి ఆరోగ్య బాగోగులకై ఒక ఉన్నత లక్ష్యంతో ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ నిర్వహించామని, అలాగే వారికి ప్రత్యేక ఓపి బుక్స్ కూడ పంపిణీ చేసినట్లు తెలిపారు.

అభాగ్య మహిళలకు సఖి కేంద్రం అండగా నిలవాలి

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



సహాయం కోరే అభాగ్య మహిళలకు సఖి కేంద్రం అండగా నిలవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ రాథోడ్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నర్సంపేట వెళ్లే రహదారిలో నూతనంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్భయ నిధులు 62.5 లక్షలతో నిర్మించిన సఖి సెంటర్‌కు, పాత కలెక్టరేట్ రహదారిలోని గిరిజన భవన్ వద్ద ఏర్పాటు చేసిన జువైనల్ హోమ్‌కు మంత్రి జెడ్పీ చైర్మన్ అంగోత్ బిందు జిల్లా కలెక్టర్ శశాంక ఎస్పీ చంద్రమోహన్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళ కు అండగా సఖి కేంద్రం నిలవాలని వారి సమస్యలను పరిష్కరిస్తూ మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌన్సిలింగ్ రక్షణ న్యాయ సహాయంలతోపాటు అవసరమైన మహిళలకు వసతి సౌకర్యం కల్పించాలన్నారు మహిళా హెల్ప్ లైన్ 181 గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేయాలని ప్రతి మహిళకు తమకోసం సఖి సెంటరు ఉందని అందుకు హెల్ప్ లైన్ ఉందన్న సంగతి తెలియాలన్నారు. హెల్ప్ లైన్ ఉపయోగించుకునేలా సమావేశాలు ఏర్పాటు చేసి శిక్షణ కూడా ఇవ్వాలన్నారు సఖి సెంటర్ కార్యకలాపాలపై విస్తృత ప్రచారం కూడా అవసరం అన్నారు. అనంతరం మంత్రి జువైనల్ హోమ్ కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు కల్పిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు. పిల్లల మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని వారిని సన్మార్గంలో కొనసాగే దిశగా క్రమశిక్షణతో మెలిగే విధంగా బోధన చేయాలన్నారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే పలు అంశాలను వారి చెంతకు చేర్చి వాటిని ఆకర్షితులు చేసి జీవితపు విలువలు తెలియచేసే గాథలు బోధించాలన్నారు. అనంతరం మంత్రి బాలలను పలకరిస్తూ తరచూ వస్తుంటామని ధైర్యంతో ముందడుగు వేయాలని జీవితం చాలా ఉందని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మంత్రి బోధన చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి మహిళా సంక్షేమ అధికారిని వరలక్ష్మి, బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణ, సిడిపిఓలు డెబోరా నీలోఫర్, అజ్మీ శిరీష ఏసిడిపిఓ ఇందిరా, డిఎస్పి సత్యనారాయణ, సీఐ సతీష్, షేర్ ఎన్జీవో గోపాల్ రెడ్డి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ శ్రావణి సిబ్బంది లీగల్ కౌన్సిలర్ సరస్వతి, సౌజన్య, సైకో సోషల్ కౌన్సిలర్ ఉష, ఐటి సహాయకులు స్వాతి, కేసు వర్కర్లు స్వరూప, విజయ,ఏఎన్ఎమ్స్, శోభ, షాజహాన్, జువైనల్ హోమ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల అక్రమ అరెస్ట్

రెండు గంటలు పాటు జాతీయ రహదారిపై బఠాయిపు, నిరసన - పోలీసులు, అంగన్వాడీల మధ్య వాగ్వాదం, ఉద్రిక్త

నవతెలంగాణ-కురవి

అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గత 15 రోజులుగా మండల కేంద్రంలో చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్వాడీల సంఘం రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముట్టడికి వెళుతున్న అంగన్వాడీ ఉద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు. మరిపెడ మండలం నుండి అంగన్వాడి కార్యకర్తలు ప్రయాణించే బస్సును గుర్తించి బస్సులు నిలిపి వేశారు. దీంతో అంగన్వాడి కార్యకర్తల పోలీసులకు మధ్య తోపులాట,వాగ్వాదం చోటుచేసుకుంది.పోలీసులు సిఐటియు మరిపెడ మండల కార్యదర్శి దుండి వీరన్న, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణతో పాటు మరికొంతమంది అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో అంగన్వాడీలు ఎన్‌హెచ్ 365 జాతీయ రహదారిపై సుమారు 200 మందికి పైగా బైఠాయించి ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేక నినాదాలు చేశారు. రెండు గంటల పాటు అంగన్వాడీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడంతో మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు గంటల సమయం తర్వాత అరెస్టు చేసిన అంగన్వాడీలను విడిచి పెట్టడంతో ప్రశాంత వాతావరణ నెలకొంది.

ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్య దేశంలో సామరస్యంగా, శాంతియుతంగా అంగన్వాడీలు నిరవధిక సమ్మెలు చేపడుతుంటే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులపై అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించే దిశలో ప్రభుత్వ ముందడుగులు వేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హక్కులు సాధించే వరకు నిరవధిక సమ్మెలు విరమించేది లేదని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు జ్యోతి, రాములమ్మ, పుష్ప, సరిత, శారద, రూప, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం జోనల్ స్థాయి క్రీడోత్సవాలకు ఎంపికలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

67వ ఎస్.జి.ఎఫ్ కేసముద్రం జోనల్ స్థాయి ఎంపిక క్రీడోత్సవాలను 30 సెప్టెంబర్ 2023 తేదీలో జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం స్టేషన్, పాఠశాల ప్రాంగణంలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది. కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, మండలాల ఎస్.జి.ఎఫ్. సెక్రటరీలు ఈ నెల 30 శనివారం ఉదయం 9 గంటల వరకు మీ మండలంలో అండర్-14, 17 సంవత్సరాల కబడ్డీ, ఖో-ఖోవీ వాలీబాల్ విభాగంలో ఎంపికైన బాల, బాలికలను మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు 17 సంవత్సరాలవారు, 01-01-2007 తరువాత జన్మించిన వారై ఉండాలి. ఒరిజినల్ పుట్టినతేదీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు రెండింటిని తీసుకొని రాగలరు. కబడ్డీ అండర్-17 సంవత్సరాల బాల, బాలికలు 55 కేజీలకు మించి ఉండరాదు. మండల స్థాయిలో ఎంపికైన 14 సంవత్సరాల వారు, జోనల్ స్థాయి ఎంపిక క్రీడోత్సవాలకు తీసుకువచ్చే విద్యార్థినీ, విద్యార్థుల యొక్క పుట్టిన తేదీ 01-01-2010 తరువాత జన్మించిన వారై ఉండాలి. ఒరిజినల్ పుట్టినతేదీ సర్టిఫికేట్, ఆధార్ రెండింటిని వారి వెంట, తీసుకుని రాగలరు. కబడ్డీ అండర్ 14 సంవత్సరాల విభాగంలో, బాలికలు 48 కేజీలు బరువు, బాలురు 51 కేజీలు ఉండాలి. కేసముద్రం జోనల్ ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ, పి.రాజు పి.ఈ.టి జెడ్.పి.హెచ్.ఎస్. కేసముద్రం విలేజ్ నెంబర్ 9989906485 ను సంప్రదించగలరు.

హై స్కూల్ హెచ్‌ఎంగా బీవీ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని హరిపిరాల హై స్కూల్ పీజీ హెచ్ఎంగా బీ.వీ రావు (బి.వెంకటేశ్వరరావు) బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం మెరుగైన వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. అందరి సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన హెచ్ఎంను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సెంటర్ మిట్టకొల రవి, సుధాకర్ చారి, శ్రీనివాస్, చంద్ర ప్రకాష్, సంపత్, రమేష్, సంపత్ కుమార్, రాజేశ్వర్, మహేందర్, శ్రీనివాసులు, రవి, విజయలక్ష్మి, తస్లీమా, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయురాలు చాకలి ఐలమ్మ

అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్మరణీయురాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ జయంతిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐలమ్మ జయంతి నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రవీందర్ అధ్యక్షత వహించగా రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎదునూరి మదార్, టౌన్ అధ్యక్షులు ఉట్లెంగల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు యమంక శ్రీనివాస్, కొలిపాక నరసింహ, లక్ష్మ, కిష్టయ్య, ఐలమ్మ వారసులు చిట్యాల సంధ్యారాణి, మంజుల, యాకయ్య, సంపత్, వలువురు వసతి గృహల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాజాత కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.